ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
5
ఆదివారం 14 ఏప్రిల్ 2024

ఏలూరు **ఉష్ణోగ్రతలు**
గరిష్ఠం : 39.0
కనిష్ఠం : 24.0

ఏం చెప్పారు.. ఏం చేశారు?



పోలవరం ప్రాజెక్ట్‌పై పవన్ కల్యాణ్ ఫోకస్

ఏం చెప్పారు..? ఏం చేశారు? పోలవరం ప్రాజెక్టు విషయంలో ఐదేళ్ల క్రితం ఏం చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఇన్నాళ్లు ఏం చేశారు..? నిర్వాసిత సమస్యలు తీర్చారా? గిరిజన గ్రామాలు బాగుపడ్డాయా? గిరిజనేతరులు స్థిరపడ్డారా? ఉపాధి ఎక్కడ? వ్యవసాయం మరెక్కడ? నీళ్ళేవి, పచ్చని చేలేవి...? ఈ అంశాలతో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ రంగంలోకి దిగబోతున్నారు. జగన్ సర్కార్ నిర్లక్ష్యాన్ని నిల దీయాలని నిర్ణయించారు. త్వరలోనే పోలవరం నియోజక వర్గంలో పర్యటించనున్నారు.

(ఏలూరు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

ఉభయ గోదావరి జిల్లాలే కాకుండా రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేసే పోలవరం ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. ప్రాజెక్టు కోసం తమ సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులను జగన్ సర్కార్ ముంచేసింది. పుష్కలంగా నీరు అందుతుందని ఆశపడ్డ రైతులను నట్టేట్లో ముంచేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను నిలిపివేసి నెపం ఇంకొకరివైపు నెట్టేలా ప్రయత్నించారు. ఈ ఐదేళ్ల ఈ తరహా భాగోతమే సాగింది. దీనిని జనసేనాధిపతి పవన్‌కల్యాణ్ నేరుగా ఫోకస్ చేయబోతున్నారు. పోలవరం అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో చాలెంజ్‌గా తీసుకుని మారుమూల గిరిజన ప్రాంతాలను సందర్శించేలా రూట్‌మ్యాప్ సిద్ధం చేయాల్సిందిగా కోరారు. తాజా సమాచారం ప్రకారం ఆయన పోలవరం నియోజకవర్గంలో వచ్చే వారం రోజుల్లో పర్యటించే అవకాశాలున్నాయి. ఇంకోవైపు తమ పార్టీకే కేటాయించిన ఉంగుటూరు స్థానాన్ని పరిగణలోకి తీసుకుంటున్నారు. పోలవరం నుంచి కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న చిర్రి బాలరాజు ఇప్పటికే ఊరువాడా తిరుగుతున్నారు. ఇంకోవైపు ఈ ప్రాంతంలో పెద్దదిక్కుగా ఉన్న కరాటం రాంబాబు దగ్గరుండి లక్ష్యాలను అందుకునేందుకు వ్యూహం అమలు చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఇప్పటికే ఐదేళ్లుగా నిలిపివేశారు. 2014 నుంచి 2019 వరకు దాదాపు 73 శాతం మేర పనుల పురోగతిని సాధించిన టీడీపీ ఆ తర్వాత ఓటమి చెందడంతో వైసీపీ అధికారంలోకి వచ్చినా ఈ పనుల్లో నిస్సహాయత చూపింది. కేంద్రం నుంచి అనుకున్నంత మేర నిధులు రాబట్టలేక పోయింది. ప్రాజెక్టు నిర్మాణం కాస్త మూలన పడింది. ఒక్క స్పిల్‌వే తప్ప మిగతా పనులు అన్ని ఎప్పుడో పడకేశాయి. జంట గుహలు కూలిపోయిన తిరిగి పునర్నిర్మాణం చేపట్టనే లేదు. కుడి,ఎడమ కాల్వల్లో పురోగతి లేదు. ఈ అంశాలపై ప్రాజెక్టుపై పూర్తి పట్టున్నా నేతలు, అధికారులను సంప్రదించి పవన్‌కల్యాణ్ ఇప్పటికే అవగాహన తెచ్చుకున్నారు. నియోజకవర్గంలోని మారుమూల పల్లెలను కూడా సందర్శించి నిర్వాసితులను పలుకరించి వారికి ధైర్యం చెప్పి మరింత సానుకూలత సాధించేందుకు పక్కా ప్రణాళికతో పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలు జరిగేందుకు పట్టుమని మరో 30 రోజులు కూడా గడువు లేనందున ఆలోపే టీడీపీ అధినేత చంద్రబాబు కూడా వాగ్బాణాలు సంధించబోతున్నారు.

పోలవరంపై పట్టు సాధించేందుకు..

నియోజకవర్గంలో తమ పార్టీ గెలిచేలా ఇప్పటికే పవన్ కల్యాణ్ ముఖ్య నేతలు అందరితోనూ భేటీ అయ్యారు. అక్కడ ఉన్న సమస్యలు జగన్ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు సాగిన విధానాలు, విధ్వంసాలు, నిర్వాసితులను గాలికి వదిలేసిన వైనాలు, రాజకీయంగా గిరిజన కుటుంబాలను అణగదొక్కేసిన పరిస్థితులు, భూసేకరణలో సాగిన అవినీతి, ప్రాజెక్టు నిర్మాణంలో అవలంభించిన అవలక్షణాలు తదితర అంశాలు అన్నింటిపైన నివేదిక రప్పించుకున్నారు. ఆ నియోజకవర్గంలో సీనియర్ల నుంచి సమాచారం రాబట్టారు. ఎందుకు ఇలా జరిగింది? భవిష్యత్‌లో పార్టీ తరపున ఏం చేయాలి? అనే లక్ష్యాలను విధించుకుని తనంతట తానుగా పోలవరంలో నలుదిక్కులా పర్యటించాలని పవన్ భావిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేసిందంటూ ఏమీలేదని ప్రత్యేకించి నిర్వాసితుల పరిహారం అందే విషయంలో జరిగిన అవినీతిని నిలదీసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే

- నిర్మాణం జగన్ వల్లే మూలనపడింది
- నిర్వాసితుల సమస్యలు కొండెక్కాయి
- ఇస్తామన్న పరిహారం ఈ ఐదేళ్లలో దిక్కులేదు
- కాలనీల్లోనూ అన్నీ కష్టాలే..
- గిరిజన, గిరిజనేతరుల వ్యథలు ఎన్నో..
- నియోజకవర్గం అంతటా కష్టాలే కష్టాలు
- జనసేన అభ్యర్థికి ఊతమిచ్చే విధంగా ప్రణాళిక
- స్థానిక సమస్యలు అన్నింటిపైనా పవన్ ఆరా
- వచ్చేవారం పోలవరం నియోజకవర్గ మారుమూల గ్రామాల్లో పర్యటన..

శుక్ర, శనివారాల్లో ఈ నియోజకవర్గానికి చెందిన కరాటం రాంబాబుతో సహా మరి కొందరితో పవన్ చర్చించారు. 'పోలవరంలో పర్యటనకు నేను వస్తున్నా ఈ నియోజకవర్గం పార్టీకి అత్యంత కీలకం. ఇక్కడ మనపార్టీ గెలవాల్సిందే. తగ్గట్లుగానే పోలవరం ప్రాజెక్టుతో సహా నిర్వాసితుల సమస్యలు అన్నింటిని నివేదిక రూపంలో నాకు పంపండి ఉమ్మడిగా కదులుదాం' అంటూ నేతలకు దిశ నిర్దేశం చేశారు. గడిచిన ఐదేళ్లల్లో వైసీపీ చేసిన అరాచకాలను, దోపిడీని నిలదీయడం అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి నిర్వాసిత సమస్యలను తీర్చడానికి తమ పార్టీ కీలకభూమిక పోషిస్తోందన్న సంకేతాలను అందరికి తెలిసేలా చేయడం తన పోలవరం యాత్ర లక్ష్యం కావాలని పవన్ భావిస్తున్నారు. దీనికి అనుగుణంగానే మొదటి నుంచి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పట్ల పూర్తి వ్యతిరేకత ఉన్న సీనియర్ నేత, ఏజెన్సీలో గట్టి పట్టున్న కరాటం రాంబాబు ఆయన కుటుంబానికి చెందిన మరికొందరు చిర్రి బాలరాజుకు దిశ నిర్దేశం చేస్తూ వచ్చారు. చిరంజీవి, పవన్‌కల్యాణ్‌తో సాన్నిహిత్యం ఉన్న కరాటం అంతా తానై నియోజకవర్గంలో వ్యూహాలు ఖరారు చేస్తూ వస్తున్నారు. ఇదే క్రమంలో పవన్ కల్యాణ్ పర్యటిస్తే గిరిజన, గిరిజనేతర కుటుంబాల్లో పెద్దఎత్తున అనుకూలత వస్తుందని భావిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి లక్ష కుటుంబాలకు పైగా సర్వం త్యాగం చేశాయి. 2019కి ముందు వైసీపీ వీరికి వంత పాడింది. మొసలి కన్నీరు కార్చింది. మేము అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారంగా చెల్లిస్తామంటూ అప్పట్లోనే జగన్ కుక్కునూరు, కొయ్యలగూడెం సభల్లో హామీలు ఇచ్చారు. కాని గడిచిన ఐదేళ్లలో అధికారంలో ఉన్నా ఇక్కడ ఎవ్వరికి సాయం చేసిన పాపాన పోలేదు. దీన్నే పవన్‌కల్యాణ్ అస్త్రంగా మలుచుకో బోతున్నారు. తమపార్టీ అభ్యర్థి చిర్రి బాలరాజును గెలిపించుకుంటే తాము ఎలా అండగా ఉండబోతున్నామో చెప్పేందుకు పవన్ తన పర్యటనను వినియోగించుకోబోతున్నారు. దీంతో ఇప్పటివరకు పోలవరంలో ఉన్న స్తబ్దత తొలగిపోనుంది ప్రత్యేకించి పోలవరం నియోజకవర్గంలో టీడీపీ బలంగానే ఉండడం, కొన్ని మండలాల్లో బీజేపీకి కీలకనేతలు, కార్యకర్తలు ఉండడాన్ని జనసేన ఇప్పటికే అధ్యయనం చేసింది. పవన్ తన పోలవరం పర్యటనలో ఈ అంశాలు అన్నింటిని దృష్టిలో పెట్టుకుని నేతలతో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలాగే చిర్రి బాలరాజు నామినేషన్ వ్యవహారం కూడా పక్కాగా పకడ్బందీగా నిర్వహించాలని పార్టీ ఇప్పటికే కార్యాచరణ రూపొందించింది.

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ : కలెక్టర్

ఏలూరు సిటీ, ఏప్రిల్ 13 : జిల్లాలో మే 13వ తేదీన సోమవారం నిర్వహించే సాధారణ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ తెలిపారు. సీఆర్‌ఆర్ కళాశాలలో శనివారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఎన్నికల నిర్వహణకు 1,743 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో సుమారు 16.33 లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలో గుర్తించిన 415 సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామన్నారు. 46 ఫ్లయింగ్ స్క్వాడ్‌స్‌ను, 36 స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌లను నియమించడంతో పాటు 8 అంతరాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సంబంధిత ఫిర్యాదులను అందజేసేందుకు ఏర్పాటు చేసిన 94910 41435, టోల్‌ఫ్రీ నెం 1800233 1077కు వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

- ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమని, వీరికి రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేశ్ తెలిపారు. శనివారం ఏలూరు సీఆర్‌ఆర్ కళాశాల ఆడిటోరియంలో సార్వత్రిక ఎన్నికల మైక్రో అబ్జర్వర్లకు తొలి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
- ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన పోలింగ్ ప్రక్రియను ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన, జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ కోరారు. శనివారం కస్తూరి బా బాలికోన్నత పాఠశాలలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణా అంశాలపై తొలి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు.

రేషన్ దుకాణాలకు 1451.404 టన్నుల కందిపప్పు

ఏలూరు సిటీ, ఏప్రిల్ 13 : జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు, విధివిధానాల ప్రకారం 2024 మార్చి వరకు నిత్యావసరుకులు కేటాయింపునకు 1451.404 మెట్రిక్ టన్నుల కందిపప్పు జిల్లాలోని రేషన్ షాపులకు సరఫరా చేసినట్టు జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కె.మంజుభార్గవి తెలిపారు. తెల్ల రేషన్‌కార్డులందరికీ కందిపప్పుతో పాటు బియ్యం, పంచదార, గోధుమపిండి పంపిణీ చేస్తారన్నారు.

త్వరలో టెన్త్ ఫలితాలు..

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13 : పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు వచ్చే మంగళ లేదా బుధవారాల్లో ప్రకటించే అవకాశాలున్నట్టు సమాచారం. మార్చి 18 నుంచి 27 వరకు జరిగిన టెన్త్ పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాల మూల్యాంకనం ఇప్పటికే పూర్తికాగా, ప్రస్తుతం ట్యాబ్యులేషన్ ప్రక్రియ తుదిదశకు చేరుతున్నందున ఇక ఫలితాల విడుదలకు మార్గం సుగమమైందని చెబుతున్నారు. ఏదైనా సాంకేతిక కారణాలుంటే తప్ప దాదాపుగా 16 లేదా 17 తేదీల్లోనే ఫలితాలు విడుదలవుతాయని సమాచారం. వాస్తవానికి ఈనెల 20నుంచి 25 తేదీ మధ్య ఫలితాలు విడుదల చేస్తారని తొలుత ప్రచారం జరిగినా, ఇప్పుడు ఇంకా ముందుగానే ప్రకటించే వీలుందని తెలిసింది. అయితే ఫలితాల విడుదలపై ఇంతవరకు ఎటువంటి అధికారిక సమాచారం తమవద్ద లేదని జిల్లా విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. కాగా ఏపీ ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం శనివారం ఏలూరు సెయింట్ గ్జేవియర్ హైస్కూలు క్యాంపులో ప్రారంభమైంది. మొత్తం 6500 ఆన్సర్ స్క్రిప్టులు జిల్లాకు అందగా, తొలిరోజే 47 శాతం జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేశారు. మిగతా జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ఆదివారం ముగించేందుకు ప్రయత్నిస్తున్నట్టు డీఈవో కార్యాలయ వర్గాలు తెలిపాయి.

చెరువులను నింపడం కష్టమే..!

- కాల్వలకు చాలీచాలని నీరు విడుదల
- పుల్లేటి నీరు సర్దుబాటు



క్యాంప్ బెల్ కెనాల్‌కు గుడ్లవల్లేరు లాకుల వద్ద తగ్గించి నీటి విడుదల

ముదినేపల్లి, ఏప్రిల్ 13 : కాల్వలకు నీటి విడుదల తగ్గిపోయింది. ముదినేపల్లి ప్రాంతంలోని క్యాంప్ బెల్, పోల్‌రాజ్ ప్రధాన కాల్వలకు గుడ్లవల్లేరు లాకుల వద్ద చాలీచాలని నీటినే విడుదల చేస్తున్నారు. బీఎండీ ఛానల్‌కు నేటికీ కమలాపురం లాకుల వద్ద బంటుమిల్లి కాల్వ నుంచి నీరు విడుదల చేయలేదు. దీంతో ఆ కాల్వల కింద కైకలూరు నియోజకవర్గంలోని ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి, కైకలూరు మండలాల్లోని మంచినీటి చెరువులతోపాటు పశువుల చెరువులను నీటితో నింపడం ప్రశ్నార్థకంగా మారింది. శివారు ప్రాంతాల చెరువులకు నేటికీ నీరందడం లేదు. క్యాంప్ బెల్ కెనాల్‌కు తొలుత 270 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రెండు రోజులుగా గుడ్లవల్లేరు లాకుల వద్ద వంద క్యూసెక్కులే విడుదల చేస్తున్నారు. పోల్‌రాజ్ కెనాల్‌కు నీటి విడుదల 140 క్యూసెక్కుల నుంచి 230 క్యూసెక్కులకు పెంచామని అధికారులు చెబుతున్నారే తప్ప ముదినేపల్లి వద్ద కాల్వలో నీటి పరిమాణం పెరగలేదు. బంటుమిల్లి కెనాల్‌కు 130 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తుండడంతో బీఎండీ ఛానల్‌కు నీరు విడుదల చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో ప్రధాన కాల్వలకు ప్రారంభంలోనే ఉన్న ముదినేపల్లి మండలంలోని పలు గ్రామాల చెరువులకు నీరందడం లేదు. ప్రధాన కాల్వల నుంచి నీటిని బ్రాంచి కాల్వలకు లిఫ్ట్ చేసేందుకు పంచాయతీ అధికారులు కాల్వగట్లపై ఇంజన్లు ఏర్పాటు చేసి ఎదురు చూస్తున్నారు. పుల్లేరుకు వస్తున్న సుమారు 450 క్యూసెక్కుల నీటిని క్యాంప్ బెల్, పోల్‌రాజ్, బంటుమిల్లి కాల్వలకు సర్దుబాటు చేయడం తప్ప, అదనంగా కృష్ణానది నుంచి నీరు విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు.

గోపాల మిత్రలను గాలికొదిలేశారు..

- జిల్లాలో 200 మందికి పైగా విధులు

ఏలూరు రూరల్, ఏప్రిల్ 13 : గోపాలమిత్ర అంటే రైతులకు పరిచయం ఉన్న పేరు. రైతులు, పశువులకు ఏ చిన్న వైద్యసహకారం కావాలన్నా వెంటనే గుర్తు వచ్చేది గోపాల మిత్రలే. వీరికి వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. దీనికి తోడు సచివాలయ వెటర్నరీ సిబ్బందిని నియమించి వీరిని పక్కన పెట్టేయాలని అనుకుంది. దీనిపై గోపాలమిత్రలు ఒక్కటై న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో వైసీపీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. 2001లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చదువుకున్న నిరుద్యోగులకు పశువైద్యంపై శిక్షణ ఇచ్చి మూడు గ్రామాలకు ఒకరు చొప్పున పశువులకు వైద్యం అందేలా గోపాల మిత్రలను రైతులకు అనుసంధానం చేసింది. అప్పట్లో రూ.2 వేలు గౌరవ వేతనం తీసుకునేవారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వారి కష్టం గుర్తించి రూ.6,500 లకు వేతనం పెంచి సౌకర్యాలు కల్పించింది. వైసీపీ 2019 ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాకా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ప్రభుత్వం వెటర్నరీ ఆస్పత్రిలో ఉద్యోగం కల్పిస్తామని ఇచ్చిన హామీ కూడా నిలబెట్టుకోలేక పోయిందని గోపాలమిత్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 200 మందికి పైగా గోపాలమిత్రలు ఉన్నారు. సచివాలయ వెటర్నరీ సిబ్బంది ఉన్నప్పటికి రైతులు తమ పశువులకు ఏ విధమైన ఇబ్బంది ఏర్పడినా గోపాల మిత్రలతోనే వైద్యం చేయించుకుంటున్నారు. సచివాలయ వెటర్నరీ సిబ్బందికి దీటుగా గోపాలమిత్రలు కూడా వైద్యసేవలు అందించడం విశేషం. టీడీపీలో పెంచిన జీతాలే తప్ప వైసీపీ ప్రభుత్వం తమను ఆదుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆక్వా రైతులపై.. విద్యుత్ భారం!



చెరువులో రొయ్యలు పట్టుబడి చేస్తున్న రైతులు

- రాయితీ వర్తించకపోవడంతో నష్టాల పాలు
- అమలు కాని సీఎం హామీలు

కలిదిండి, ఏప్రిల్ 13 : ఆక్వా సాగుకు విద్యుత్ రాయితీ వర్తించకపోవడంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 2.5 లక్షల ఎకరాల్లో చేపలు, రొయ్యల సాగు చేస్తున్నారు. 90 శాతం మంది రైతులు విద్యుత్ మోటార్ పంపు సెట్‌ల ద్వారా ఆక్వా సాగు చేస్తున్నారు. విద్యుత్ రాయితీ వర్తించకపోవడంతో చేపలు, రొయ్యలు పట్టుబడి వచ్చేసరికి ఎకరానికి సుమారు రూ.60 వేలు నుంచి రూ.80 వేలు ఖర్చవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 10 ఎకరాలలోపు ఉన్న చేపల, రొయ్యల చెరువుల రైతులకు విద్యుత్ రాయితీ ఇస్తున్నామని సీఎం జగన్ చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆచరించడం లేదని వాపోతున్నారు. కలిదిండి మండలంలో 36 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, 34 వేల ఎకరాల్లో చేపలు, రొయ్యల సాగు చేస్తున్నారు. కేవలం 2 వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేస్తున్నారు. కలిదిండి మండలం ఆక్వా జోన్‌లో ఉన్నప్పటికీ 10 ఎకరాల లోపు ఉన్న చెరువులు కూడా నాన్ ఆక్వా జోన్‌లో ఉన్నట్టుగా ఆన్‌లైన్‌లో చూపడంతో అధిక రేట్లతో విద్యుత్ బిల్లులు వస్తుండటంతో రైతులు విసుగెత్తిపోతున్నారు. యూనిట్‌కు రూ.1.50 పైసలు విద్యుత్ రాయితీ సన్న, చిన్నకారు రైతులకు వర్తించడం లేదని యూనిట్‌కు రూ.5.30 పైసలు వసూళ్లు చేస్తున్నారని ఆక్వా రైతులు గగ్గోలు పెడుతున్నారు. గత ప్రభుత్వంలో ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ వర్తించింది.

పెరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు

రొయ్యల, చేపల చెరువులకు వినియోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు అధికంగా పెరిగాయని టీడీపీ హయాంలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ రూ.45 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.లక్షా 70 వేలు, 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ గతంలో రూ.85 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.3 లక్షలు, 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ గతంలో రూ.లక్షా 25 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.4 లక్షలు ధర పలుకుతోంది. ఆక్వా రైతులు వినియోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు మూడు రెట్లు పెరిగాయి. దీంతో సన్న, చిన్న కారు రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేయలేక డీజిల్ ఇంజన్లతో సరిపెట్టుకున్నారు. డీజిల్ రేట్లు పెరగడంతో అధిక వ్యయమవుతుందని వాపోతున్నారు. రొయ్యల సాగులో ఏరియేటర్లు కీలకంగా మారాయి. చెరువుల్లో ఏరియేటర్లు తిరిగితేనే ఆక్సిజన్ ఉత్పన్నమవుతుంది. చెరువుల్లో ఏరియేటర్లు నిరంతరాయంగా తిరగాలంటే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తప్పనిసరి కావడంతో వీటిని అధిక డిమాండ్ ఏర్పడింది. పెరిగిన డీజిల్ ధరలను తట్టుకోలేక విద్యుత్ మోటార్ల పైనే ఆధారపడి ఆక్వా సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ రాయితీ వర్తించకపోవడంతో అదనపు భారం పడడంతో నష్టాల పాలవుతున్నారు.

రైతులందరికీ విద్యుత్ రాయితీ ఇవ్వాలి



ఆక్వా జోన్ నాన్ ఆక్వా జోన్ అనే తేడా లేకుండా రైతులందరికీ విద్యుత్ రాయితీ ఇవ్వాలి. 10 ఎకరాల లోపు ఉన్న వారికి కూడా ఆన్‌లైన్‌లో ఆక్వా జోన్‌గా చూపించడంతో విద్యుత్ రాయితీ యూనిట్‌కు 1.50 పైసలు వర్తించడం లేదు. యూనిట్‌కు రూ.5.30 పైసలు చెల్లించాల్సి వస్తుంది. విద్యుత్ బిల్లులు అధికంగా రావడంతో నష్టాల పాలవుతున్నాం. గత ప్రభుత్వంలో ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ గుర్తించడంతో ఆక్వా సాగు లాభసాటిగా ఉంది. ప్రస్తుతం అందుకు విరుద్ధం.

\- పోకల శ్రీనివాస్, ఆక్వా రైతు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రేట్లు తగ్గించాలి



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రేట్లు మూడు రెట్లు పెరిగిపోవడంతో సన్న, చిన్న కారు రైతులు కొనుగోలు చేయలేక డీజిల్ ఇంజన్లతో ఆక్వా సాగు చేస్తుండడంతో అధిక వ్యయమవుతోంది. దీంతో పెట్టుబడులు కూడా రావడం లేదు. అప్పుల పాలవుతు న్నాం. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు రేట్లు తగ్గించి గత ప్రభుత్వం ఇచ్చిన రేట్లకే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఇవ్వాలి.

\- ఎం.బుల్లి వెంకయ్య, ఆక్వా రైతు



ఎంసీహెచ్ భవనంలో గర్భిణులకు సహాయకారులుగా వచ్చిన వారి అవస్థలు

నరకమే..!

పేరుకే టీచింగ్ ఆస్పత్రి.. సౌకర్యాలు శూన్యం

- ఎంసీహెచ్ బ్లాక్‌లో రోగి సహాయకుల పాట్లు
- దారి మార్గంలోనే నేలపై పడిగాపులు
- బెంచీలు, కుర్చీలు, ఫ్యాన్లు, మంచినీళ్లూ కరువే.. పట్టించుకునే వారే లేరు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 13 : ఏలూరులో ఉన్న జిల్లా ప్రభుత్వాస్పత్రిని మెడికల్ కాలేజీ టీచింగ్ ఆస్పత్రిగా మార్పు చేశారు. గతేడాది ఏప్రిల్ 26వ తేదీన మెడికల్ కాలేజీకి అనుమతులు వచ్చాయి. అప్పటి నుంచి పూర్తిస్థాయిలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిగా తీర్చిదిద్దారు. కానీ అప్పటి వరకూ ఉన్న సౌకర్యాలను పూర్తిగా తొలగించారు. పేరుకే మెడికల్ కాలేజీ ఆస్పత్రిగా ఉంది. సదుపాయాలు ఏమి లేకపోవడంతో గర్భిణులకు, రోగులకు సహాయ కారులుగా వచ్చినవారు ఇక్కడ నరకం చూడాల్సి వస్తోంది. ఆస్పత్రిలోని తల్లి బిడ్డల వైద్యసేవల విభాగంలో కాన్పులు చేస్తుంటారు. ఇక్కడ గర్భిణులకు తోడుగా వచ్చినవారు నరకం చూడాల్సిందే. కూర్చోవడానికి ఒక బెంచీ ఉండదు. లోపలికి వెళ్లే దారిలోనే వీరు నేలపై కూర్చుని తమ వస్తువులతో అక్కడే గంటల తరబడి, రోజులు తరబడి ఉండాల్సి వస్తోంది. తమ పేషెంట్లు డిశ్చార్జి అయ్యే వరకూ ఇదే పరిస్థితి. కనీసం ఒక్క ఫ్యాను లేదు. అసలే వేసవి కావడంతో రోగులకు సహాయ కారులుగా వచ్చేవాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వెయిటింగ్ హాలు కూడా ఏర్పాటు చేయలేదు. కుర్చీలు, బెంచీలు, ఫ్యాన్లు, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇవేమి అక్కడ లేనేలేవు. పేరుకే టీచింగ్ ఆస్పత్రిగా ఉంది. సౌకర్యాలు మాత్రం శూన్యం. ఇప్పటికైనా తక్షణం జిల్లా ఉన్నతాధికారులు ఇక్కడ పరిస్థితులపై విచారణ జరిపి సదుపాయాలు కల్పించాలని పలువురు రోగుల బంధువులు కోరుతున్నారు.







మూలన పడేసిన విరిగిన కుర్చీలు

టీచర్ల డిప్యుటేషన్లు రద్దు

23న పాతస్థానాల్లో రిపోర్టు చేయాలని ఆదేశాలు

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13 : ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో పని సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్‌మెంట్)కింద డిప్యూటేషన్లపై ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ఈ నెల 23న పాతస్థానాల్లో విధుల్లో చేరాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. రేషనలైజేషన్ నిబంధనల మేరకు ఉమ్మడి జిల్లాలో మిగులు (సర్‌ప్లస్)గా గుర్తించిన టీచర్లను కొరతవున్న పాఠ శాలలకు గతేడాది అక్టోబర్‌లో వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద తాత్కాలికంగా డిప్యూటేషన్లపై నియమించిన విషయం తెలిసిందే. ఆ ప్రకారం ఉమ్మడి జిల్లాలో సుమారు 200 మందికిపైగా ఉపాధ్యాయులను తాత్కాలిక ప్రాతిపదికన నియమించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం చివరి పనిదినం ఈనెల 23న వర్క్ అడ్జస్ట్‌మెంట్/డిప్యూటేషన్ టీచర్లందరినీ రిలీవ్ చేసి వారు జీతం డ్రా చేసే పాఠశాలల్లో రిపోర్టు చేయాలని ఆదేశించడంతో ఆ మేరకు చర్యలు తీసుకోనున్నారు. డైట్ కేంద్రాలు, సమగ్రశిక్షలో డిప్యూటేషన్లపై పనిచేస్తున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్ టీచర్లకు, హెచ్‌ఎంలకు మాత్రం మినహాయింపు ఇచ్చినందున తదుపరి ఆదేశాలు వచ్చేవరకు కొనసాగుతారు. ఈ ఉత్తర్వులకు అనుబంధంగా విద్యాశాఖ ఆదేశాలు జారీచేయాల్సి ఉంది.

ఎన్నికల విధుల నుంచి మినహాయింపునకు అభ్యర్థన

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13 : సాధారణ ఎన్నికల విధుల నుంచి దీర్ఘకాలిక రోగులకు, గర్భిణులకు, బాలింతలకు, దివ్యాంగులకు, 58 సంవత్సరాల వయసు పైబడిన ఉద్యోగులకు మినహాయింపు నివ్వాలని డెమొక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు వినతిపత్రం పంపించామన్నారు.

ఓపీవోలకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు గడువు పొడిగించాలి

పోలింగ్‌బూత్‌లలో క్లర్క్ విధులు నిర్వర్తించే ఓపీవోలకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని యూటీఎఫ్ జిల్లా నాయకుడు పీ.వీ.నరసింహారావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ గడువు ఆదివారంతో ముగియనుండగా, జిల్లాలో ఇంతవరకు మెజార్టీ మండలాల్లో ఓపీవో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు నియామకపత్రాలు జారీ కానందున జిల్లా అధికారులు గడువు తేదీని పొడిగించాలని కోరారు.

ఏలూరు తివాచీ ఉత్పత్తులకు ప్రోత్సాహం

ఏలూరు కలెక్టరేట్, ఏప్రిల్ 13: స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం, మార్కెటింగ్ కల్పించేందుకు ఇన్వెస్ట్ ఇండియా పథకంలో భాగంగా 2023 ఏడాదిలో ఒక జిల్లా ఉత్పత్తి కార్యక్రమం కింద ఏలూరు జిల్లా నుంచి ఏలూరు తివాచీ ఉత్పత్తులు గుర్తించబడ్డాయని, జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారి ఎస్.రఘునంద తెలిపారు. ఈ ఏడాది ఏలూరు జిల్లా నుంచి తివాచీ ఉత్పత్తులను ఒకజిల్లా -ఒక ఉత్పత్తి కింద అవార్డు ఎంపికకు సిఫార్సు చేశామన్నారు. దీనిలో గుర్తింపు పొందితే ఈ ఉత్పత్తులకు రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించి గిరాకీ పెరగటమే కాకుండా ఉపాధి పెరగటానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో సహజ రంగు తివాచీలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. తివాచీలు నలుపు, తెలుపు, బ్రౌన్, సెమీబ్లాక్, గ్రే వంటి రంగుల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఏలూరులోని తివాచీలు తరుచుగా వాటిని సృష్టించే కార్పెట్ తయారీదారుల పేరుమీద ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఏలూరులోని లక్ష్మీవారపుపేట, తంగెళ్ళమూడిలో 40 కుటుంబాలు సహజసిద్ధ రంగులతో తివాచీలను తయారుచేసి సొంతంగా లేపాక్షి సంస్థ ద్వారా అంతర్జాతీయ ప్రదర్శనలో అమ్మకాలు జరుపుతున్నారని తెలిపారు.



జంక్షన్ స్టేషన్ సూపరింటెండెంట్ వానపల్లి చక్రవర్తికి వినతిపత్రం అందజేస్తున్న చెరుకువాడ రంగసాయి, తదితరులు

నర్సాపురం, భీమవరం మీదుగా వందేభారత్ నడపాలి

భీమవరం క్రైం, ఏప్రిల్ 13 : వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపురం, భీమవరం మీదుగా నడపాలని, బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపురం నుంచి ప్రతిరోజూ నడపాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైల్వే అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. భీమవరం జంక్షన్ స్టేషన్‌లో శ్రీవిజ్ఞాన వేదిక, రైల్వేశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైల్వే వారోత్సవాలలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వినతిపత్రం అందించారు. కంతేటి వెంకటరాజు, కుక్కల బాల, జ్ఞానపాటి మధుసూదన్‌రావు, ఎండీ సరోజనిలు మాట్లాడుతూ డివిజన్‌లో అన్ని రైల్వేస్టేషన్‌లను అభివృద్ధి చేశారని, నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్‌ను భీమవరం జంక్షన్ స్టేషన్‌లో ఆపాలని కోరారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రైల్వే వారోత్సవాలలో భాగంగా మూడు పాఠశాలలలో విద్యార్థులకు రైల్వే అంశాలపై పోటీలు నిర్వహించామన్నారు. గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులు అందిస్తామన్నారు. ఎస్‌కె చాన్ భాషా, జంక్షన్ ఎస్ఐ రమణ, కానిస్టేబుల్ రాజబాబు, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు ట్రిపుల్ ఐటీలో టెక్‌జెట్-24



నూజివీడు టౌన్, ఏప్రిల్ 13: ఆర్జీయూకేటీ నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న టెక్‌జెట్-24 జాతీయస్థాయి టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్ తొలిరోజు విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పోటీపడ్డారు. మొత్తం 15 ప్రొటోటైప్ ఎగ్జిబిట్‌లను విద్యార్థులు ప్రదర్శించారు. వీటితో పాటు ఇతర కళాశాలల నుంచి 200 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనగా, రాడార సిస్టమ్, వాయిస్ కంట్రోల్ బాట్, స్మార్ట్ హెల్మెట్ వంటి ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గోపాలరాజు, సెంట్రల్ డీన్ డి.శ్రావణి, ఫైనాన్స్ ఆఫీసర్ బి.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

13-04-2024 పొగాకు ధరలు (రూ.)



పొగాకు కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం	సరాసరి
దేవరపల్లి	243	225	235.60
జంగారెడ్డిగూడెం-1	244	235	240.40
జంగారెడ్డిగూడెం-2	243	235	239.99
కొయ్యలగూడెం	244	235	240.56
గోపాలపురం	245	235	239.88

జైశ్రీరాం..జైశ్రీరాం

గోటి తలంబ్రాలతో భద్రాదికి రామభక్తుల పాదయాత్ర



జంగారెడ్డిగూడెం నుంచి భద్రాచలం పాదయాత్రగా బయలుదేరిన భక్తులు

బుట్టాయగూడెం, ఏప్రిల్ 13 : శ్రీరామ నామ స్మరణతో జంగారెడ్డిగూడెం పట్టణం మోరు మోగింది. జైశ్రీరాం.. జైశ్రీరాం అంటూ భక్తులు ఒకరి వెంట ఒకరు పాదయాత్రగా కదిలారు. కిలోమీటర్ల మేర ఆ మహాపాదయాత్రను చూసేందుకు పాదయాత్ర సాగే సమీప గ్రామాల ప్రజలంతా రోడ్లపైకి వచ్చారు. పాదయాత్ర చేసే భక్తులకు అల్పాహారం, మజ్జిగ, మంచినీరు అందిస్తూ మార్గమధ్యలో ఆహ్వానం పలికి సేవ చేసుకున్నారు. జంగారెడ్డిగూడెం శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాలతో జంగారెడ్డిగూడెం నుంచి భద్రాద్రికి 23వ పాదయాత్ర శనివారం ఉదయం ప్రారంభమైంది. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీరామ నవమి రోజున సీతారాముల కల్యాణం వేడుకలకు గోటితో ఒలిచిన తలంబ్రాలు అందించేందుకు మహా పాదయాత్రగా బయలుదేరారు. ముళ్లపూడి వీర వెంకట సత్యనారాయణ సారధ్యంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. పాదయాత్రను ప్రముఖ వ్యాపార వేత్త చామర్తి శ్రీరాములు ప్రారంభించగా శ్రీరామరథానికి సినీ గేయ రచయిత, తపన ఫౌండేషన్ ప్రతినిధి అనంత శ్రీరామ్ పూజలు నిర్వహించారు. సామాజిక వేత్త కెఎల్ఎన్ ధనకుమార్ గోటితలంబ్రాల ప్రాశస్త్యం వివరించారు. శ్రీవల్లీ దేవసేన సహిత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ కమిటీ అల్పాహారం, చోడుజావ పంపిణీ చేశారు.

రాములోరి పెళ్లికి అపర భద్రాద్రి ముస్తాబు

రేపటి నుంచి చనుబండ కోదండ రామస్వామి ఆలయంలో కల్యాణోత్సవాలు





సీతారాముల ఉత్సవ మూర్తులు
కల్యాణోత్సవాలకు ముస్తాబైన చనుబండ శ్రీకోదండ రామస్వామి ఆలయం

చాట్రాయి, ఏప్రిల్ 13: అపర భద్రాద్రిగా పేరుగాంచిన చనుబండ కోదండరామస్వామి ఆలయంలో 15వ తేదీ సోమవారం నుంచి కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్నాయి. చుట్టుపక్కల గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 15న రాత్రి విష్వక్సేన పూజ, దీక్షా స్వీకరణ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజపట ప్రతిష్ఠ, 16న ఎదుర్కోలు ఉత్సవం (వధూవర అన్వేషణ) 17న స్వామివారి కల్యాణం అనంతరం గరుడోత్సవం, 18న మహా పట్టాభిషేకం, అన్న సమారాధన జరుగుతుంది. ఇదేరోజు రాత్రి 11.35 గంటలకు రథోత్సవం, 19న వసంతోత్సవం, పూర్ణాహుతి, ధ్వ.జ అవరోహణ, దీపోత్సవం, 20న ద్వాదశ ప్రదక్షణలు, రాత్రి 9.45 గంటలకు స్వామివారి పవళింపు సేవ జరుగుతుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి వివరించారు.

310 ఏళ్ల క్రితం నిర్మితమైన ఆలయం

ప్రస్తుతం ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చనుబండలోని కోదండ రామస్వామి ఆలయం ఉమ్మడి కృష్ణా జిల్లాలో పురాతనమైనది. 310 ఏళ్లుగా భక్తుల ఆరాధ్య దైవంగా విలసిల్లుతూ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరాముడి దర్శనం గొప్ప భాగ్యంగా ప్రజలు భావిస్తుంటారు. చారిత్రక ఆధారాలను బట్టి ఈ ఆలయాన్ని నరశింహారావుపాలెం గ్రామానికి చెందిన పుచ్చకాయల రామిరెడ్డి అనే రామభక్తుడు 1713లో నిర్మించారు. పత్తి వ్యాపారం చేసే రామిరెడ్డి ఏడాడి పొడవునా నియమనిష్ఠలతో గోటితో ధాన్యం వలిచి తలంబ్రాలు తయారు చేసుకొని శ్రీరామనవమికి భద్రాచలం కాలినడకన వెళ్లి రాములోరి కల్యాణంలో వినియోగించి వచ్చేవారు. వృద్ధాప్యం పైన పడటంతో ఇక నుంచి ఎలా భద్రాచలం రాగలను అని స్వామి అని ధ్యానిస్తూ ఉండేవాడు. ఒక రోజు రామిరెడ్డి వ్యాపార నిమిత్తం తెలంగాణ ప్రాంతం మధిరకు వెళుతుండగా కనుమూరు గ్రామం దగ్గర పర్వతం వద్దకు వెళ్లేసరికి పొద్దుపోయింది. గాలి,వాన ప్రారంభమైంది. దారి కనిపించ కపోవడంతో తన సహచరులతో రామిరెడ్డి అక్కడే మకాం చేశారు. శ్రీరాముని ధ్యానించుచూ రామిరెడ్డి నిద్రించగా స్వామి స్వప్నంలో ప్రత్యక్షమై నీవు ఇక నుంచి భద్రాచలం రానవసరం లేదని,ఈ పర్వత ప్రాంతంలో పూజా విధానాలు లేకుండా ఉన్నానని తనను తీసుకువెళ్లి ప్రతిష్ఠించి కల్యాణం జరిపించమని ఆజ్ఞాపించెను. రామిరెడ్డి ఉదయాన్నే పరిజనులతో దక్షణాభిముఖుడై పరిసరాలను పరిశీలించగా ఒక రాతిపైనా తీగలచే చుట్టుకొనబడి ఉన్న బలుసు పొదలో శ్రీసీతారామలక్ష్మణుల విగ్రహాలు కన్పించాయి. రామిరెడ్డి వాటిని ఎద్దుల బండిపై తీసుకుని తన స్వగ్రామం నరశింహారావుపాలెం వస్తుండగా చనుబండ గ్రామం వచ్చాక ఎద్దులు కదలకుండా పడుకున్నాయి. ఎంత ప్రయత్నించినా ఎద్దులు లేవకపోవడంతో రామిరెడ్డి బృందం అక్కడే విశ్రమించారు. రామిరెడ్డి స్వామిని ప్రార్థిస్తూ నిద్రించగా స్వప్నంలో శ్రీరాముడు ప్రత్యక్షమై అక్కడే ఆలయం నిర్మించాలని ఆదేశించెను. అంతట రామిరెడ్డి తన శక్తినంతయు దారపోసినా ఆలయం పూర్తికాకపోవటంతో గ్రామాలకు వెళ్లి భక్తుల నుంచి విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణం పూర్తిచేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఇది అపరభద్రాద్రిగా పేరుగాంచి పుణ్యక్షేత్రం అయ్యింది. ఆలయ నిర్మాణ సమయంలో ఇక్కడ గ్రామం లేదు. తరువాత చనుబండ గ్రామం ఏర్పడింది. ఇక్కడ జరిగే శ్రీసీతారామ కల్యాణానికి చుట్టుపక్కల మండలాలు, జిల్లాల నుంచే కాకుండా సరిహద్దున తెలంగాణ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. భద్రాచలం వెళ్లి సీతారాముల కల్యాణం తిలకిస్తే ఎంత ముక్తి లభిస్తుందో ఇక్కడ కల్యాణం చూసినా అంత ఫలం దక్కుతుందని భక్తుల విశ్వాసం.



శ్రీవారి దర్శనానికి క్యూలైన్లలో వెళ్తున్న భక్తులు

శ్రీవారి క్షేత్రానికి భక్తుల తాకిడి

ద్వారకాతిరుమల, ఏప్రిల్ 13: చిన్నతిరుమలేశుని సన్నిధి శనివారం భక్తజనులతో కిటకిటలాడింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం నుంచే ఆలయానికి భక్తుల రాక ప్రారంభమైంది. వేలాది మంది భక్తులు క్షేత్రానికి చేరుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. దాదాపు 15 వేల మంది భక్తులు ఆలయానికి వచ్చినట్టు అధికారులు అంచనా. శ్రీవారి ఉచిత దర్శనానికి గంటల తరబడి సమయం పట్టింది.

పాటిమ్మతల్లి నిప్పులగుండం తొక్కిన భక్తులు



దెందులూరు, ఏప్రిల్ 13 : ఆపద మొక్కుల తల్లిగా, సంతాన లక్ష్మీగా పేరు పొందిన పెరుగు గూడెం యలమర్తి వారి ఆడపడుచు చల్లచింతల పూడి- పెరుగుగూడెం గ్రామాల మధ్య వెలసిన గ్రామదేవత పాటిమ్మ తల్లి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. శనివారం పాటిమ్మతల్లి అగ్ని గుండం తొక్కేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నిప్పుల గుండం ఆలయ ట్రస్టు ఛైర్మన్ యలమర్తి శ్రీనువాస్, హేమలత దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం నిప్పుల గుండ ప్రవేశం చేశారు. పుట్టింటి చీర,పసుపు, కుంకుమలను ఆలయ కమిటీ సభ్యులు యలమర్తి మోహన మురళీకృష్ణ, రామడు, బొర్రయ్య, పర్వతనేని ప్రభాకర్, మోహన్‌రావులు సమర్పించారు.

వారపు సంతలు వెలవెల



సంతరోజున రోడ్డుపక్కనే వ్యాపారం చేసుకుంటున్న తినుబండారాల వ్యాపారి

ఏజెన్సీలో అవే సూపర్ మార్కెట్‌లు
వారం వారం గిరిజన గ్రామాలు కళకళ
గిరిజనుల ఉత్పత్తులకు ఇదే మార్కెట్
కరోనా తర్వాత అంతా కుదేలు
శిథిలావస్థలో సంత షెడ్లు

బుట్టాయగూడెం, ఏప్రిల్ 13 : సూపర్ మార్కెట్లను తలదన్నే విధంగా ఏజెన్సీ ప్రాంతంలో రాజ్యమేలిన ఒకప్పటి వారపు సంతలు నేడు ఆదరించేవారు లేక వెలవెలబోతున్నాయి. వారపు సంతలతో పశ్చిమ ఏజెన్సీలోని గిరిజన గ్రామాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండేవి. వ్యాపారులకు కాసుల వర్షం కురిపించేవి. సంతల్లో అన్ని రకాల వ్యాపారాలు చేసిన వారంతా బాగా స్థిరపడ్డారు. ఆస్తులు సంపాదించారు. అటువంటిది నేడు రోడ్డుపక్కన వ్యాపారాలు చేసుకోవలసిన దుస్థితి ఏర్పడింది. మూడు సంవత్సరాల క్రితం వరకు వారపు సంత వచ్చిందంటే ఆరోజంతా మన్యం బిడ్డలకు పండగే పండుగ. జాతరకు వచ్చినట్టుగా జనాలు సంతలకు తరలివచ్చి తమకు కావలసిన వాటిని కొనుక్కుని వెళ్ళేవారు. పెళ్ళికి కావలసిన వాటిని కూడా గిరిజనులు గతంలో సంతల్లో కొనుగోలు చేసేవారంటే వారపు సంతలకు ఎంతటి ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీలోని ప్రతి మండల కేంద్రంలో వారపు సంత జరిగేది. సంత నిర్వహణ కోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి పాకలు, షెడ్లు వేసి వేలం ద్వారా వ్యాపారులకు పంచాయతీ అధికారులు కేటాయించేవారు. సంవత్సరానికి సంతమార్కెట్ల ద్వారా పంచాయతీలకు వేలాది రూపాయలు ఆదాయం వచ్చేది. వచ్చిన డబ్బుతో అభివృద్ధి పనులు చేసేవారు. అనేక గ్రామాల్లో వారపు సంతలు వ్యాపారాలు, జనాలతో కళకళలాడుతూ ఉండేవి. వైద్యసేవలు అందించడానికి గ్రామాలకు వెళ్ళిన వైద్య సిబ్బందికి కొండరెడ్డి గిరిజనులు అటవి సంపద సేకరణకు వెళ్లడం అందుబాటులో దొరికేవారు కాదు. అందుకే వైద్యాధికారులు కూడా సంతల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి వైద్యసేవలు అందించేవారు. ఏజెన్సీలో దశాబ్దాల పాటు రాజ్యమేలిన వారపు సంతలు నేడు కనిపించకుండా పోయాయి.



కూలడానికి సిద్ధంగా ఉన్న బుట్టాయగూడెంలోని సంత షెడ్లు

రోడ్ల పక్కకు చేరిన దుకాణాలు

ఏజెన్సీలోని ఆదివాసీ కొండరెడ్డి గిరిజనులు అడవిలో సేకరించిన అటవీ సంపదను సంతల్లోనే అమ్ముకుని తమకు కావలసిన వాటిని కొనుగోలు చేసేవారు. వెదురుతో తయారు చేసిన వస్తువులు, విస్తరాకులు, చింతపండు, జిగురు, ఉసిరి తదితరవాటితో పాటు చివరకు వారు పండించిన పంటలను తెచ్చి సంతల్లోనే విక్రయించేవారు. వ్యాపారుల చేతుల్లో గిరిజనులు మోసాలకు గురవుతున్నారని గుర్తించిన ఐటీడీఏ, జీసీసీ అధికారులు పంటలను స్వయంగా కొనుగోలు చేసేవారు. ఆదివాసీలు మోసాలకు గురికాకుండా ప్రభుత్వ కాటాలను ఏర్పాటు చేసేవారు. సంతలకు గిరిజనులే కాకుండా వర్జీనియా పొగాకు పనుల కోసం ఇతర జిల్లాల నుంచి వచ్చే బంటా కూలీలకు ఎంతగానో ఉపయోగపడేవి. ఉన్నత వర్గాలవారు కూడా సంతల్లో కొనుగోళ్ళు చేసేవారు. అంతటి పేరుగాంచిన వారపు సంతలు నేడు వెలవెలబోతున్నాయి. సంతల కోసం ప్రత్యేక స్థలాల్లో ఏర్పాటు చేసిన పాకలు, షెడ్లు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి కొన్నిచోట్ల కూలిపోతున్నాయి. కరోనా తర్వాత సంతలు క్రమంగా కనుమరుగవ్వడం ప్రారంభించాయి. పట్టణీకరణ పెరగడం, పట్టణాలకు వెళ్లడం, గతంతో పోలీస్తే సంతల్లో అన్నిరకాల వస్తువులు ఇతర సామాగ్రి దొరక్కపోవడం, మోసాలు చోటు చేసుకోవడం గిరిజనుల్లో మార్పు తదితర వాటి కారణంగా సంతల్లో వందల సంఖ్యలో ఉండే షాపులు పదుల సంఖ్యలోకి పడిపోయాయి. చివరకు రోడ్డుపక్కన షాపులు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నా కొనేనాదుడే లేకుండా పోయాడు.

గతంలో వ్యాపారం బావుండేది



సంతలు సక్రమంగా జరిగే రోజుల్లో వ్యాపారం చక్కగా జరిగేది. జంగారెడ్డిగూడెం నుంచి వచ్చి వారపు సంతలో తిను బండరాల వ్యాపారం చేసేవాడిని. పెట్టుబడిపోను లాభాలు వచ్చేవి. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో వచ్చేవారు. నేడు రోడ్డుపక్కన షాపు పెట్టుకుని వ్యాపారం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. మా పెద్దల నుంచి ఇదే వ్యాపారం చేస్తున్నాం..అందుకే మానలేకపోతున్నాం..

-దాసరి శ్రీను, తినుబండారాల వ్యాపారి



కొత్తూరు చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

కొత్తూరు చెక్‌పోస్టు వద్ద రూ.1.64 లక్షలు సీజ్

కామవరపుకోట ఏప్రిల్ 13.కొత్తూరు ఎన్నికల చెక్‌పోస్టు వద్ద ఎటువంటి పత్రాలు లేకపోవడంతో ఒకరి నుంచి లక్షా 64 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు చెక్ పోస్టు ఇన్‌చార్జి కొయ్యగూర బాబూరావు శనివారం తెలిపారు. చింతలపూడి మండలం నామవరానికి చెందిన వ్యక్తి కారులో నగదుతో వెళుతుండగా తనిఖీ చేసి సీజ్ చేశామన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఫణీంద్ర, పోలీసులు కె.రమేష్, .రాంబాబు, కె.రామకృష్ణ, సూర్యారావు, రాము ఉన్నారు.

200 లీటర్ల సారా పట్టివేత



పోలవరం, ఏప్రిల్ 13 : పోలవరం మండలం కుంకాల అటవీ ప్రాంతంలో పోలీసులు శనివారం సారా బట్టీలపై దాడులు నిర్వహించి 200 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు పోలవరం మండలం జిల్లెళ్లగూడెం పంచాయతీ కుంకాల అటవీ ప్రాంతంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించామని ఆ దాడుల్లో వెయ్యి లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి బట్టీ నిర్వాహకుడు మెంటి రాంబా బుని, అతని సహాయకుడు సంసాని మురళీకృష్ణని అరెస్టు చేసినట్లు తెలి పారు. రెండు మోటార్ సైకిళ్ళను సీజ్ చేశామని, పట్టుబడ్డ నిందితులను జంగా రెడ్డిగూడెం కోర్టులో ప్రవేశ పెట్టినట్లు తెలిపారు.

పోలీసు నిఘా..విస్తృతంగా వాహనాల తనిఖీలు



ఏలూరు క్రైం, ఏప్రిల్ 13 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత జిల్లాలోని జాతీయ రహదారులు, రాష్ట్రీయ రహదారులు వివిధ కూడళ్ళల్లో వాహనాలను తనిఖీలు చేశారు. జిల్లాలోని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహన డ్రైవర్లకు ఫేస్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మసీదులు, దేవాలయాలు, చర్చిలు, లాడ్జీలు వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలలో కూడా ముమ్మరంగా తనిఖీలు చేశారు. జిల్లాలోకి అక్రమ మద్యం, గంజాయి, నాటుసారా, నగదు రాకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు.

క్రైం కార్నర్

పురుగుల మందు తాగి ఒకరి మృతి

ఉంగుటూరు,ఏప్రిల్ 13 : చేబ్రోలు పోలీసుస్టేషన్ పరిధిలోని వెల్లమిల్లి పంచాయతీ చింతాయిగూడెం గ్రామంలో పులపాక యేసుబాబు (58) ఈనెల 11న పురుగు మందు తాగాడు. అతడిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడి భార్య రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మణి కుమార్ తెలిపారు.

గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం

పోలవరం, ఏప్రిల్ 13 : పోలవరం మండలంలో గూటాల పంచాయతీ కొండ్రుపీధి గోదావరి నది రేవులో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమయ్యింది.పోలవరం పోలీస్ స్టేషన్‌కి అందిన సమాచారం మేరకు పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని వివరాలు తెలియవలసి ఉందని ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

మార్కులు తక్కువ వచ్చాయని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పాలకొల్లు రూరల్, ఏప్రిల్, 13 : మార్కులు తక్కువ వచ్చాయనే మనోవేదనతో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. యలమంచిలి మండలం కుమ్మరిపాలెంకు చెందిన నేదునూరి పావణి నాగరత్న కావ్య (17) పాలకొల్లులోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతోంది. శుక్రవారం విడుదలైన ఫలితాలలో మార్కులు తక్కువ రావడంతో మనోవేదన చెంది ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. కుటుంబీకులు ఆమెను భీమవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ మృతి చెందింది. యలమంచిలి ఎస్ఐ కె.శివన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఆకివీడు, ఏప్రిల్ 13: ఆర్థిక ఇబ్బందులు తాళలేక విషం తీసుకున్న సందక శంకర్రావు (45) వైజాగ్ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఆకివీడు సంతమార్కెట్‌కు చెందిన శంకర్రావు ఈ నెల 2న విషం తీసుకోవడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం నిమిత్తం వైజాగ్ తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేర కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

బాలిక వివాహం అడ్డుకున్న ఐసీడీఎస్ సిబ్బంది

ఏలూరు రూరల్, ఏప్రిల్ 13: ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ బాలికకు పరీక్షా ఫలితాలు విడుదలైన రోజు బంధువులు ఆమెకు వివాహం నిశ్చయించారు. ఈ వివాహానికి భీమవరంలో ఒక కల్యాణమండపంలో భారీ ఏర్పాట్లు చేశారు. డిజిటల్ ఇన్విటేషన్‌లో భారీ లైటింగ్, సెట్టింగ్‌లతో పెండ్లికి ఏర్పాటు చేశారు. అయితే మైనార్టీ తీరని బాలికకు వివాహం జరుగుతుందన్న సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా డీసీపీవో అధికారుల పర్యవేక్షణలో భీమడోలులోని అంగన్‌వాడీ, ఐసీడీఎస్ సిబ్బంది బాలిక ఇంటివద్దకు చేరుకుని వివాహం జరగకుండా అడ్డుకున్నారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలిక బంధువులు స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో బాలికను తీసుకుని తల్లిదండ్రులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో ఐసీడీఎస్ సిబ్బంది భీమడోలు పోలీసులకు సమాచారం అందించారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని అతిక్రమంచి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించడంతో ఆ బాలికను తిరిగి తీసుకువచ్చారు. ఏలూరులోని డీసీపీఈ అధికారుల ముందు బాలికను హాజరుపర్చగా ఆ బాలికకు కౌన్సెలింగ్ నిర్వహించి తాత్కాలికంగా ప్రభుత్వ సంరక్షణ కేంద్రానికి తరలించారు.



చక్రదేవరపల్లి 'జయహో బీసీ'లో మాట్లాడుతున్న శేషు.. ఏలూరు సమావేశంలో మాట్లాడుతున్న యాదవ నేతలు, ఏలూరు దుర్గమ్మ సన్నిధిలో కూటమి నాయకుల పూజలు, జంగారెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం

బీసీల సత్తా చూపుతాం

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు

బుట్టాయగూడెం, ఏప్రిల్ 13 : వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చూపుతామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు సాయిల సత్యనారా యణ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుసా సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ వైసీపీ హయంలో బీసీలకు తీరని నష్టం జరిగిందన్నారు. 300 మంది బీసీలపై దాడులు వైసీపీ హయాంలో జరిగాయన్నారు. రూ.75వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయని, బీసీ రిజర్వేషన్లు పది శాతం కోతకు గురై తీవ్రంగా నష్టపోయిన తరుణంలో వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చూపుతూ వైసీపీని ఓడిస్తామన్నారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేషన్లను పునరుద్ధరణ చేస్తామని, బీసీలకు అన్ని రకాలుగా అండగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉంటుందన్నారు. నాయకులు మండవ లక్ష్మణరావు, కుక్కల మాధవ రావు, శీలం రామచంద్రరావు, రాగాని రామకృష్ణ, గొల్లమండల శ్రీనివాస్, సాయిల రాంబాబు, ఉండవల్లి శ్రీనివాస్, ఉమా మహేశ్వరి, లింగాల సత్యనారాయ ణ, గంటా శ్రీను, గోలి అనిల్, దండే పద్మ, ఎలికే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



అంబికా సోదరులను కలిసిన ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్



టీడీపీ ఎన్నికల గుర్తు సైకిల్‌ను చూపిస్తున్న చంటి, టీడీపీ నాయకులు

గ్రహణం తొలగాలంటే కూటమి గెలవాలి

» ఏలూరు నియోజకవర్గ అభ్యర్థి బడేటి చంటి

ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 13: రాష్ట్రానికి పట్టిన గ్రహణం తొలగాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని ఏలూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి అన్నారు. ప్రజాసంకల్ప యాత్ర 3, 4వ డివిజన్లలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సొంత ఖజానాన్ని నింపుకోవడం తప్ప రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. అక్కాచెల్లెళ్లు అంటూ మొదలు పెట్టే జగన్ సొంత చెల్లెళ్లకే అన్యాయం చేశాడని విమర్శించారు. బాబాయి హత్య వాస్తవాలను చెల్లెళ్లు బయట పెడుతుంటే జగన్ భయపడుతున్నాడని అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు, యుడా మాజీ చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరామ్, శివప్రసాద్, కాశిరెడ్డి నరేష్, అమరావతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి పూజలు

ఏలూరు కార్పొరేషన్ : ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న ఎన్నికల్లో ప్రజల ప్రయోజనం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బావిశెట్టివారి పేటలోని కనకదుర్గమ్మ ఆలయంలో కూటమి నాయకులు ప్రత్యేక పూజలు జరిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ గోత్రనామాలతో అర్చనలు జరిపారు. ఆలయ అర్చకులు యడవల్లి శ్రీహరిశర్మ కూటమినాయకులు రెడ్డి అ ప్పలనాయుడు, బడేటి చంటి, ఎంఆర్‌డీ బలరామ్, చోడే వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

యాదవులంతా కూటమి వైపే..

ఏలూరు టూటౌన్, ఏప్రిల్ 13 : జిల్లాలోని యాదవులంతా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వైపే ఉన్నారని యాదవ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఏలూరులోని ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యాదవులంటేనే టీడీపీ, టీడీపీ అంటేనే యాదవులని 1982 నుంచి అండగా ఉంటూ నిరూపించుకున్నామన్నారు. ఉమ్మడి ఎంపీ అభ్యర్థి మహేష్‌యాదవ్ నాన్‌లోకల్ అని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. కారుమూరి గతంలో జడ్పీటీసీగా నాన్ లోకల్‌లోనే గెలిచాడన్నారు. మాగంటి హేమసుందర్ మాట్లాడుతూ ఈనెల 15న గంగన్నగూడెంలో శ్రీకృష్ణ కన్వెన్షన్ హాలులో సాయంత్రం ఐదు గంటలకు యాదవుల ఆత్మీయ మహాసభను నిర్వహిస్తున్నా మన్నారు. టీఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెనుబోయిన మహేష్ యాదవ్, బాలు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి మహేష్‌ను ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. సాయిల సత్యనారాయణ, ఇసుకపల్లి తాతారావు, మల్లిపూడి రాజు, శ్రీనివాస్, సీహెచ్.శ్రీను, చెమలయ్య, ఎం.శ్రీనివాసరావు, గోవర్ధన్ పాల్గొన్నారు.

అంబికా కృష్ణ సోదరులను కలసిన పుట్టా

ఏలూరు టూటౌన్, ఏప్రిల్ 13: ఏలూరు మాజీ ఎమ్మెల్యే అంబికాకృష్ణ, ఆయన సోదరుడు అంబికా రాజాలను ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్ మర్యాదపూర్వకంగా ఏలూరులోనిఇ అంబికా కృష్ణ కార్యాలయంలో శనివారం కలిశారు. రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని అంబికా సోదరులను అభ్యర్థించారు. బీజేపీ సీనియర్ నాయకులు అంబికా కృష్ణ.. కూటమి గెలుపునకు సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

వైసీపీ పాలనలో బ్రాహ్మణులకు అన్యాయం

ఏలూరుటూటౌన్ : వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణులకు తీరని అన్యాయం చేసిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి అన్నారు. ఆర్ఆర్.పేట వెంకట్రామ కల్యాణ మండపంలో ఏపీ బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కన్వీనర్ ఎంవీఎస్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా చంటి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్‌ను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాహ్మణుల సంక్షేమానికి బాటలు వేయాలంటే టీడీపీ కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమన్నారు. ఎంవీఎస్ శర్మ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి ఎంపీ అభ్యర్థి మహేష్‌యాదవ్, ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటితో సహా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాంప్రసాద్, అయ్యంగార్, బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



గంగన్నగూడెంలో ఎంపీ అభ్యర్థి మహేష్, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్.. ఉంగుటూరులో ఐక్యత చాటుతున్న కూటమి నేతలు

బీసీల అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యం

దెందులూరు, ఏప్రిల్ 13 : బీసీల అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యమని, పార్టీ పుట్టిందే బీసీ వర్గాల కోసమేనని, గౌడ కులస్తులను అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన పార్టీ, భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లేది టీడీపీయేనని ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం రాత్రి గంగన్నగూడెంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్ హాలులో గౌడ సంఘం ఆత్మీయ సమావేశం గౌడ సంఘం నేతలు శివమణి, తాత సత్యనారాయణ, పామర్తి నాగభూషణం, వేమన రాము గౌడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ కొంతమంది కావాలని అవినీతి పార్టీతో కలిసి బీసీలకు, గౌడ, మిలిగిన ఎస్సీఎస్టీ కులాలకు వ్యతిరేకమని ప్రచారం చేస్తుండడంతో వారిని పక్కకు పెట్టామన్నారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు తలకొండ జమలయ్య యాదవ్, పర్సా వెంకట్రావు, సైదు సత్యనారాయణతో పాటు పలువురు గౌడ సంఘం నేతలు మాట్లాడారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఉంగుటూరు, ఏప్రిల్ 13 : ఎన్డీయే ప్రభుత్వం రాగానే యువత, రైతు, మహిళా, పారిశ్రామిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం రాత్రి ఉంగుటూరు రాజుల కాలనీలో జరిగిన కూటమి ఉమ్మడి పార్టీల నేతల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏలూరు కూటమి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ మాట్లాడుతూ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్టు పేరుతో ఉచిత విద్య కోసం ఏలూరు పార్లమెంటు పరిధిలో సంస్థను నెలకొల్పానని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో టీడీపీ పెద్దన్న పాత్ర పోషిస్తుందని గాజు గ్లాసు, సైకిల్‌కు ఓటు వేసే విధానంపై బాధ్యత ప్రతి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. ఉంగుటూరు జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆక్వా రైతాంగానికి రూపాయిన్నరకే సబ్సిడీపై విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కిషోర్‌సింగ్, శరణాల మాలతీరాణి, నగరపాటి సత్యనారాయణ, జనసేన నాయకులు వట్టి పవన్, ఘంటసాల విజయలక్ష్మి, మేకా ఈశ్వరయ్య రెడ్డి అప్పలనాయుడు, తెలుగు యువత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి సూర్యచంద్రరావు, యాళ్ల సుజీవరావు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధులు చింతల శ్రీను, కరణం పెద్దిరాజు, కూటమి అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిలీ ఓట్లను తొలగించండి : చిర్రి బాలరాజు

బుట్టాయగూడెం, ఏప్రిల్ 13 : ఓటర్ల జాబితా నుంచి నకిలీ ఓట్లను తొలగించాలని కోరుతూ శనివారం రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యతేజకు ఫిర్యాదు చేస్తూ కాపీని ఏఆర్‌వో జీవీఎస్ ప్రసాద్‌కు ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు కేఆర్ పురం ఐటీడీఏ కార్యాలయంలో అందజేశారు. పోలవరం నియోజకవర్గం టి.నరసాపురం మండలం శ్రీరామవరం బూత్ నెం.90లో ఎస్.నెంబరు 1034, 1066, 1082 మూడు సీరియల్ నెంబర్లు ఒకే పేరుతో ఉన్నాయని చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. చనిపోయినవారి పేర్లను తొలగించలేదని, ఒకే పేరున మూడు, నాలుగు ఎంట్రీలతో వేర్వేరు నెంబర్లపై ఓట్లు నమోదైనట్టు తెలిపారు. ఓటరు జాబితాలపై విచారణ జరపాలని నకిలీ ఓట్లను తొలగించాలని కోరారు.



ఏఆర్‌వో ప్రసాదుకు వినతిపత్రం అందజేస్తున్న ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు

ప్రతి విద్యార్థి లక్ష్యం కోసం నిరంతరం శ్రమించాలి



మాట్లాడుతున్న అడ్వకేట్ రాధారాణి

పెదపాడు, ఏప్రిల్ 13 : ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించా లని. అప్పుడే వాటిని సాధించగలరని కళాశాల పూర్వ విద్యార్థిని, అడ్వకేట్ ఇన్ హైకోర్టు ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ దేవినేని రాధారాణి తెలిపారు. వట్లూరులోని సర్ సీఆర్‌రెడ్డి మహిళా కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్‌పై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులునైనా ధైర్యం గా ఎదుర్కోవాలని, సంకల్ప బలంతో పాటుగా శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ శైలజ, వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, సరళ, కో-ఆర్డినేటర్ ఝాన్సీలక్ష్మి, పూర్వ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ కె.వాణి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూలుకు పూర్వ విద్యార్థి సాయం

పెదపాడు, ఏప్రిల్ 13 : పెదపాడు మండలం అప్పనవీడు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి కంచి వెంకటేశ్వరరావు పాఠశాలలో వాకింగ్ ట్రాక్ నిమిత్తం రూ.50 వేలు విరాళంగా అందించినట్టు పాఠశాల హెచ్.ఎం. తోట పుష్పవతి తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించిన ఆయనను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్

పెదపాడు, ఏప్రిల్ 13 : వట్లూరులోని సర్‌సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ విభాగాల ఆధ్వర్యంలో 14వ జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్‌ను శనివారం నిర్వహించారు. తాడేపల్లిగూడెం నిట్ ప్రొఫెసర్ డాక్టరు పి.కిషోర్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా ప్రిన్సిపాల్ డాక్టరు కె.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హరిరామకృష్ణంరాజు, రమేష్‌దత్, ఎ.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న కళాకారుల సాంస్కృతిక కళా సమ్మేళనం

ఏలూరు కల్చరల్, ఏప్రిల్ 13:తెలుగునాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న ఏలూరు వై.ఎమ్.హెచ్.ఏ ప్రాంగణంలో కళాకారుల సాంస్కృతిక కళాసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షప్రధాన కార్యదర్శులు పెదపాటి రామకృష్ణ, గండికోట రాజేష్ ఓ ప్రకటనలో తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్యం, సత్యహరిశ్చంద్రనాటకం ఏర్పాటు చేశామన్నారు. రంగస్థల పౌరాణిక నటులు కడియాల విజయ్‌భాస్కర్, జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు అప్పారావు, గుప్తా ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో కళారంగానికి సేవలు అందించినకళాకారులకు ఆర్థిక సత్కారం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్‌పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి తదితరులు హాజరవుతారని వారు తెలిపారు.

200 మందికి ఉచిత వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ గీతిక

ఏలూరు రూరల్, ఏప్రిల్ 13:స్థానిక ఆర్.ఆర్‌పేట, రంగూన్ మేడ వీధిలో ఉన్న లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హరికిషన్ నడుము, మోకా ళ్ళ, కీళ్ళనొప్పులకు డాక్టర్ గీతిక, స్త్రీలలో వచ్చే బలహీనతలు, గర్భిణు ల్లో వచ్చే సమస్యలపై సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే అగ్రస్థానం

పోలవరం, ఏప్రిల్ 13 : ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో పోలవరం మండలంలో ఇంటర్‌లో బాలికలే అగ్రస్థానంలో నిలిచారు. పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయిలో ఇంటర్ బాలికలు అడబాల నిర్మల, పి.మానస 945 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా, జి.పావని 944 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలకు 38 మంది హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రథమ సంవత్సరానికి 27 మంది హాజరు కాగా 11 మంది ఉత్తీర్ణులయ్యారని 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.సజిని తెలిపారు.

108 మందికి ఉచితంగా మందులు

ఏలూరు కార్పొరేషన్, ఏప్రిల్ 13. స్థానిక అగ్రహారంలోని రామకోటి ప్రాంగణంలో లయన్స్ క్లబ్ నాయకులు మానేపల్లి రామారావు శనివారం ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో వైద్యనిపుణులు 108మందికి వైద్యపరీక్షలు జరిపి కౌన్సెలింగ్ నిర్వహించి మందులు అందజేశారు. శిబిరంలో ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బీవీఎం నగేష్, వైద్య సేవలు అందజేశారు. పరసా శ్రీనివాస్, పండరీనాథ్, బొలిశెట్టి సురేష్‌కుమార్, అల్లం వెంకట సుబ్బారావు, చెన్నా వెంకట్రామయ్య సేవలె లందించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

కుక్కునూరు, ఏప్రిల్ 13 : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి వైసాయికిరణ్ అన్నారు. శనివారం కుక్కునూరులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ద్వారా అంగన్‌వాడీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కావడం లేదన్నారు. బందారిగూడెం, ఎస్ఆర్ నగరం మిని, గుట్టపుతోగు, బంజరగూడెం, కొత్తూరు, రేకులచెరువు, కొత్తనెమలిపేట తదితర అంగన్‌వాడీ సెంటర్లలో స్టాక్ దించడం లేదన్నారు. సమీప సెంటర్‌లో దించేసి కాంట్రాక్టర్లు వెళ్లిపోతున్నట్టు ఆరోపించారు. ఆ స్టాక్ తెచ్చుకునేందుకు అంగన్‌వాడీలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నట్టు తెలిపారు. కుక్కునూరు ప్రాజెక్ట్ పరిధిలో ఏడు సెక్టార్లు ఉండగా నలుగురు సూపర్‌వైజర్లు మాత్రమే ఉన్నారన్నారు. ఒక సూపర్‌వైజర్ మూడు సెక్టార్లకు పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమయానుకూలంగా అంగన్‌వాడీలకు స్టాక్ వచ్చేలా చూడాలన్నారు. మినీ అంగన్‌వాడీలన్నీ మెయిన్ సెంటర్‌లుగా మార్చాలని కోరారు. ఇప్పటికైనా మండలంలోని అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలన్నారు.

అలరించిన కోలాట ప్రదర్శన



వాసవీమాత ఆలయం వద్ద మహిళల కోలాట ప్రదర్శన

ద్వారకాతిరుమల, ఏప్రిల్ 13: కోలాట కళకు ఇటీవల ఆదరణ పెరిగిందని కోలాటం గురువు సిరికొండ సుబ్బారావు అన్నారు. ద్వారకా తిరుమల వాసవీమాత ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం ద్వారకా వాసవీ మాత కోలాట బృందం వారి ఆధ్వర్యంలో గజ్జె పూజ కార్యక్రమం జరిగింది. కామవరపుకోటకు చెందిన సీతారామ కోలాట ఆర్గనైజర్ వీరమల్లు మధు మాట్లాడుతూ ఇప్పటి వరకూ 59 బృందాలవారికి కోలాట కళను నేర్పిన ఘనత జిల్లాకు చెందిన కోలాట గురువు సుబ్బారావుకే దక్కుతుందన్నారు. గ్రూపుసభ్యులు నిర్వహించిన నాగిని కోపు, జడ కోపు ప్రదర్శనలు ఉత్తేజపరిచాయి.

ధర్మరాజును కలసిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు

ఉంగుటూరు, ఏప్రిల్ 13 :ఉంగుటూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజును శనివారం మర్యాద పూర్వకంగా మండల విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు కలిశారు. వీరిని ఆప్యాయంగా పలకరించి రానున్న ఎన్నికలలో గాజు గ్లాసు, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు.

సేవల్లో లయన్స్‌క్లబ్ ముందంజ

నిడమర్రు ఏప్రిల్ 13 : పేదలకు విద్యా, వైద్య సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ అన్నారు. భువ్వనపల్లిలో జరిగిన లయన్స్‌క్లబ్ ఆఫ్ గణపవరం జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాల రావు అధికారిక పర్యటన నిర్వహించారు. భువ్వనపల్లి వెలమపేట వద్ద క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించారు. అనంతరం 50 మంది విద్యార్థినులకు పౌష్టికాహారం, వంద మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు, పంచెలు, పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం సుమారు 60 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. లయన్ క్లబ్ జిల్లా గవర్నర్లు కాకరాల వేణుబాబు, పాపారావునాయుడు, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు, గణపవరం క్లబ్ అధ్యక్షుడు రావూరి నాగరాజు, కార్యదర్శి పొట్నూరి సింహచలం, ట్రెజరర్ సత్తినీడి నాని తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలానికి పాదయాత్రగా భక్తులు

టి.నరసాపురం, ఏప్రిల్ 13 :మండలంలోని బొర్రంపాలెం, తిరుమల దేవిపేట, మల్లుకుంట గ్రామాలకు చెందిన భక్తులు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో గల శ్రీరామచంద్రస్వామిని దర్శించుకునేందుకు శనివారం పాదయాత్రగా తరలి వెళ్లారు. వీరికి మార్గమధ్యంలో భక్తులు అల్పాహారం మంచినీటి సదుపాయాలు కల్పించారు.

పాదయాత్ర భక్తులకు పలువురి సహకారం

జీలుగుమిల్లి, ఏప్రిల్ 13 : భద్రాచలం రాములోరి ఆలయానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు మార్గమధ్యలో మండలంలో పలువురు సహాయ సహకారాలు అందజేశారు. వందల సంఖ్యలో నడిచి వెళ్లే వారికి దర్భగూడెం, జీలుగుమిల్లి వద్ద శీతల పానీయాలు, అల్పాహారం. సేద తీరేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందుల వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తులకు సేవలు అందించిన వారిలో తమ్మన సాంబ, కక్కిరాల అప్పారావు, కక్కిరాల మురళి, దార మధు, వేదుల జనార్దనరావు ఉన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి : ఆర్‌వో

ఉంగుటూరు, ఏప్రిల్ 13 :ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఉంగుటూరు రిటర్నింగ్ అధికారి ఎస్.కే.ఖాజావలీ కోరారు. నారాయణపురం హైస్కూలుఓ రెండు రోజుల పాటు పీవోలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం కొనసాగింది. శిక్షణలో రిసోర్స్‌పర్సన్స్ శీతాల సత్యనారాయణ, శిరిమామిళ్ల పెద్దిరాజు, హరికృష్ణ, ఉనుముల రాంబాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.వెంకటశివయ్య తదితరులు పాల్గొన్నారు. శిక్షణలో 300 మంది నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

భీమడోలు, ఏప్రిల్ 13 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీమడోలు సీఐ రవికుమార్ అన్నారు. శనివారం భీమడోలు శివారు వడ్లపట్లలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి భీమడోలు సీఐ రవికుమార్, ఎస్ఐ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీయూపీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, పరీక్షల ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్ఎం ఝాన్సీరాణి, ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మిలను అంబేడ్కర్ యువజన సంఘం సత్కరించింది.

పేద కుటుంబానికి కుట్టుమిషన్ బహూకరణ

చింతలపూడి, ఏప్రిల్ 13: అంబేడ్కర్ జయంతి సందర్భంగా రేచర్ల గ్రామానికి చెందిన జి.నారాయణమ్మ పేద కుటుంబానికి శనివారం పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో రాజీవ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కుట్టుమిషన్ అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ థామస్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని ప్రతిఒక్కరూ ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. అనిష్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

టి.నరసాపురం, ఏప్రిల్ 13 :బొర్రంపాలెంలో గ్రామ దేవతలు గంగానమ్మ, మహాలక్ష్మమ్మ, ముత్యాలమ్మ ఆలయాల వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం భక్తులు అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. విగ్రహాల దాత బొమ్మగాని బాలకృష్ణ దంపతులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలు మూడు రోజులు పాటు సాగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఫ్రాన్సిస్‌ను పరామర్శించిన నాయకులు

బుట్టాయగూడెం, ఏప్రిల్ 13 : బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కేవీపీఎస్ నాయకుడు అందుగుల ఫ్రాన్సిస్‌ను సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘంకు చెందిన నాయకులు ఆర్.లింగరాజు, తామా ముత్యాలమ్మ, పోలోజు నాగేశ్వరావు శనివారం పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న కానిస్టేబుళ్లు

ఏలూరు క్రైం, ఏప్రిల్ 13 : పెదవేగి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రమేష్ 2023 జూలైలో విశాఖపట్టణంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. అప్పటి నుంచి అతడు నూజివీడులోని తన ఇంట్లో మంచంలోనే ఉంటూ వైద్య సేవలు పొందుతున్నారు. 2009 బ్యాచ్‌నకు చెందిన రమేష్ రికవరీ కావడానికి ఇంకా సమయం పడుతుందని వైద్యులు సూచించడంతో 2009 బ్యాచ్‌నకు చెందిన వారందరూ కలసి తమ వంతు ఆర్థిక సాయంగా లక్ష రూపాయలు నగదును రమేష్ సతీమణికి అందజేశారు. రమేష్ కుటుంబ సభ్యులు ఆ బ్యాచ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గుడి ఎదుట పొంగిన డ్రెయినేజీ నీరు



గుడి వద్దకు చేరిన డ్రెయినేజీ నీరు

ఏలూరుటూటౌన్, ఏప్రిల్ 13: పడమర వీధి పాత గంగానమ్మ గుడి పక్కనే ఉన్న డ్రెయిన్ పొంగిపొర్లి గుడిలోకి మురుగునీరు చేరుకోవడంతో భక్తులు తీవ్ర అసహనానికి గురయ్యారు. ఆదివారం అమ్మవారికి ఏర్పాటు చేసే ప్రత్యేక పూజలకు, అభిషేకాలకు ఇబ్బంది అవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని స్థానిక భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న చింతమనేని వెంకట రాధారాణి

పేదల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

» బాపిరాజుగూడెంలో చింతమనేని వెంకట రాధారాణి ప్రచారం

పెదవేగి, ఏప్రిల్ 13 : పేదల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని చింతమనేని వెంకట రాధారాణి అన్నారు. శనివారం బాపిరాజుగూడెంలో దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతీమణి వెంకట రాధారాణి 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రజల నమ్మకాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ అధికారంలోకి వచ్చిందని, ఆనాటి నుంచి రాష్ట్రంలో ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ చేస్తున్న అరాచకాలు, అక్రమాలను ప్రశ్నించే వారిపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొప్పన సుధాకర్, గ్రామ సర్పంచ్ జోగి పెదపెంటయ్య, ఎంపీటీసీ సభ్యుడు మద్దాల సహదేవుడు, పార్టీ నాయకులు తలకొండ జమలయ్య, బొప్పన మార్కండేయులు, మంచినేని శ్రీనివాసరావు, జోగి సత్యవతి, పులిచర్ల రాధిక, తాళం సూర్యావతి, వెలివెల వాణి, అత్తిలి సోమేశ్వరమ్మ, చలమాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మూడు గంటల్లోనే కృత్రిమ దంతాల అమరిక

» బెస్ట్ ప్రజెంటేషన్ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారామ్‌ప్రసాద్



అవార్డు అందుకుంటున్న డాక్టర్ సీతారామ్ ప్రసాద్

పెదవేగి, ఏప్రిల్ 13 : కృత్రిమ దంతాల అమరికలో మరింత తేలికైన, చవకైన విధానంలో మూడుగంటల వ్యవధిలోనే ఏర్పాటు చేయవచ్చని దుగ్గిరాలోని సెయింట్ జోసెఫ్ దంతవైద్య కళాశాల హెచ్‌వోడీ డాక్టర్ సీతారామ్ ప్రసాద్ తెలిపారు. ఇటీవల జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని, కృత్రిమ దంతాల అమరికలో నూతన విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికిగానూ ఆయనకు బెస్ట్ ప్రజెంటేషన్ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కృత్రిమ దంతాల అమరిక విషయంలో మధుమేహవ్యాధిగ్రస్తులకు ఇబ్బందులు తలెత్తేవి. దీనిపై ఆయన సిబ్బందితో కలసి ఏడాదికాలంగా చేసిన ప్రయోగాలు ఫలించాయి. అంతర్జాతీయ దంతవైద్య సదస్సు ఈనెల రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని జెనీవా(లూసేన్)లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. దుగ్గిరాలలోని కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బెస్ట్ ప్రజెంటేషన్ అవార్డు దక్కడం గర్వకారణంగా ఉందన్నారు. ఆయనను కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి.మోజెస్, ఏవో ఫాదర్ ఫెలిక్స్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనూరాధ, డాక్టర్ ఆరోన్, అధ్యాపకులు సత్కరించారు.

15,16 తేదీల్లో విద్యుత్ నిలుపుదల ప్రాంతాలు

ఉంగుటూరు, ఏప్రిల్ 13 : వేసవి మెయింటెనెన్స్‌లో భాగంగా ఈనెల 15న పెదతాడేపల్లి సబ్‌స్టేషన్ మరమ్మతుల సందర్భంగా సోమవారం ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంగుటూరు, ఎర్రమళ్ళ, చేబ్రోలు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, పరిశ్రమలకు, 16వ తేదీన ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నారాయణపురం, వెల్లమిల్లి, బాదంపూడి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు, పరిశ్రమలకు కరెంట్ సరఫరా ఉండదని ఏలూరు ఈఈ ఆపరేషన్స్ జేపీబీ నటరాజన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

300 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ఏలూరు రూరల్, ఏప్రిల్ 13:స్థానిక రామచంద్రరావుపేటలోని శ్రీకృష్ణ ఆర్థో ఆసుపత్రిలో శనివారం ఉచిత ఆర్థోపెడిక్ వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 300 మందికి బీపీ, షుగర్ పరీక్షలతో పాటు బీఎండీ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు శ్రీకృష్ణ మాట్లాడుతూ మారిన జీవనశైలితో పాటు పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల కారణంగా అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ నిత్యం వ్యాయామం, మెడిటేషన్, నడక వంటి వాటికి సమయం కేటాయించాలన్నారు. ఆసుపత్రి స్థాపించి పదేళ్లయిన సందర్భంగా సేవాదృక్పథంతో నిరుపేదల కోసం ప్రతినెల రెండో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి, ఉచితంగా మందులు అందజేస్తున్నామని తెలిపారు.




యాదవులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న యనమల, కామినేని, అప్పాపురంలో కామినేని ప్రచారం

ప్రజాస్వామ్యాన్ని రక్షించకుంటే ముప్పే

» యాదవులంతా ధర్మం వైపు నిలబడాలి » యనమల, కామినేని పిలుపు

కైకలూరు, ఏప్రిల్ 13: ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోకుంటే బలహీనవర్గాల ప్రజలు నష్టపోతారని ఈ ఎన్నిక ల్లో విజ్ఞతతో ఓటు వేసి సమాజ అభివృద్ధిని కాంక్షించాలని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, కైకలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం కైకలూరులో నియోజకవర్గ యాదవ ఆత్మీయ సమావేశాన్ని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. యనమల మాట్లాడుతూ మహాభారతంలో శ్రీకృష్ణుడు ధర్మంవైపు నిలబడినట్టు యాదవులు ధర్మం వైపు పయనించి కామినేని శ్రీనివాస్‌ను, ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో బలమైన నాయకత్వం చంద్రబాబు సీఎం అయితేనే సాధ్య మని కైకలూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజార్టీ ఓట్లను సాధించాలన్నారు. కామినేని మాట్లాడు తూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి, కైకలూరులో దూలం నాగే శ్వరరావు అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్నారని, అనేక మందిపై అక్రమ కేసులు బనాయించడమేగాక పలువురు అమాయకులపై దాడులకు పాల్పడ్డారని వారికి గుణపాఠం చెబుతానని వీరికి సహకరించిన పోలీసులను సైతం శిక్షించేలా చర్యలు చేపడతామన్నారు. ప్రజలంతా సునా మీలా ముందుకు వచ్చి దుష్ట పాలనను ఓటుతో పారదో లాలన్నారు. యాదవుల కల్యాణమండపం నిర్మాణా నికై తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గం నుంచి 500 మంది యాదవులు టీడీపీలో చేరారు. వీరికి యనమల, కామినేని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల రావు, బీకేఎం నాని, మాజీ జడ్పీటీసీలు నున్న రమా దేవి, బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఎంపీటీసీ నరసమ్మ, మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీదేవి, తలారి రామారావు, టీడీపీ నేతలు పూల రామచంద్రరావు, జనసేన నాయకుడు కొల్లి బాబి, యాదవ కమిటీ సభ్యులు పుట్టి రాజా, తలారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: కైకలూరు నియోజకవర్గంలో అవినీతి, రౌడీయిజం, ల్యాండ్ మాఫియాతో వైసీపీ నాయకులు చెలరేగిపోయారని, దానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందని కామినేని పేర్కొన్నారు. అప్పాపురం, పెరికే గూడెం, భైరవపట్నం, చావలిపాడు గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి వైసీపీ నేతలు ప్రజలను దోచుకున్నారని ఎన్నిక ల్లో ప్రజలు ఎన్డీయే కూటమికి పట్టం కట్టాలని, అవినీతి లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తనదన్నారు. ఆక్వా రంగాన్ని లాభాల బాటలోకి తీసుకొస్తానని కామినేని ఇచ్చారు. జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు చాపల దుర్గాప్రసాద్, ముళ్లపూడి సత్తిబాబు, బొల్లంపల్లి కృష్ణారావు, సజ్జా బాబి, గుంటూరు సత్యనారాయణ, కమ్మిలి విఠలరావు తదితరులు పాల్గొన్నారు.



దిగవల్లిలో ర్యాలీగా నూజివీడు కూటమి అభ్యర్థి పార్థసారథి

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం: పార్థసారథి

నూజివీడు టౌన్, ఏప్రిల్ 13: జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోవడంతో యువత ఉద్యోగాలు లేక వారు సైతం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, నూజివీడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు మండలం దిగవల్లి, తూర్పు దిగవల్లి, ముక్కొల్లుపాడు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. తొలుత దిగవల్లిలో ముఖ్య కార్యకర్తలతో సమావేశమై గ్రామ సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సొంత పనులకు సీఎంని కలిసిన సందర్భాల్లో ప్రతిసారి ఒక అభివృద్ధి పనిని మంజూరు చేయించుకుంటే అసలు నియోజకవర్గంలో సమస్యలే ఉండవన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆయనకు అభివృద్ధి పథకాలు గుర్తుకు వస్తాయని, అనంతరం అవి అడుగు కూడా ముందుకు వెళ్ళవన్నారు. స్థానికంగా జమిందారీ భూములను పేదలకు ఇస్తానంటూ గత మూడు ఎన్నికలుగా ఆయన హామీ ఇస్తూనే ఉన్నారని, అవి ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. తాను అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో పక్కా రహదారుల నిర్మాణంతో పాటు డ్రైనేజి వ్యవస్థ మెరుగుపరచి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. నూజివీడు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు, మండల అధ్యక్షుడు ముసునూరి రాజా, కార్యదర్శి ముదగన గిరిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ యనమదల సత్యనారాయణ, తెలుగు రైతు నూజివీడు నియోజకవర్గ అధ్యక్షుడు జగ్గవరపు వెంకటరెడ్డి, మిట్టగూడెం సర్పంచ్ కొనకాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




గంగన్నగూడెంలో ఎంపీ అభ్యర్థి మహేష్, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్.. ఉంగుటూరులో ఐక్యత చాటుతున్న కూటమి నేతలు

బీసీల అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యం

దెందులూరు, ఏప్రిల్ 13 : బీసీల అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యమని, పార్టీ పుట్టిందే బీసీ వర్గాల కోసమేనని, గౌడ కులస్తులను అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన పార్టీ, భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లేది టీడీపీయేనని ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం రాత్రి గంగన్నగూడెంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్ హాలులో గౌడ సంఘం ఆత్మీయ సమావేశం గౌడ సంఘం నేతలు శివమణి, తాత సత్యనారాయణ, పామర్తి నాగభూషణం, వేమన రాము గౌడ్‌తో పాటు రాష్ట్ర జిల్లా గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ కొంతమంది కావాలని అవినీతి పార్టీతో కలిసి బీసీలకు, గౌడ, మిలిగిన ఎస్సీఎస్టీ కులాలకు వ్యతిరేకమని ప్రచారం చేస్తుండడంతో వారిని పక్కకు పెట్టామన్నారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను బారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు తలకొండ జమలయ్య యాదవ్, పర్సా వెంకట్రావు, సైదు సత్యనారాయణతో పాటు పలువురు గౌడ సంఘం నేతలు మాట్లాడారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఉంగుటూరు, ఏప్రిల్ 13 : ఎన్డీయే ప్రభుత్వం రాగానే యువత, రైతు, మహిళా, పారిశ్రామిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం రాత్రి ఉంగుటూరు రాజుల కాలనీలో జరిగిన కూటమి ఉమ్మడి పార్టీల నేతల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏలూరు కూటమి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ మాట్లాడుతూ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్టు పేరుతో ఉచిత విద్య కోసం ఏలూరు పార్లమెంటు పరిధిలో సంస్థను నెలకొల్పానని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో టీడీపీ పెద్దన్న పాత్ర పోషిస్తుందని గాజు గ్లాసు, సైకిల్‌కు ఓటు వేసే విధానంపై బాధ్యత ప్రతి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. ఉంగుటూరు జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆక్వా రైతాంగానికి రూపాయిన్నరకే సబ్సిడీపై విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కిషోర్‌సింగ్, శరణాల మాలతీరాణి, నగరపాటి సత్యనారాయణ, జనసేన నాయకులు వట్టి పవన్, ఘంటసాల విజయలక్ష్మి, మేకా ఈశ్వరయ్య రెడ్డి అప్పలనాయుడు, తెలుగు యువత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి సూర్య చంద్రరావు, యాళ్ల సుజీవరావు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధులు చింతల శ్రీను, కరణం పెద్దిరాజు, కూటమి అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారుల తలమునకలు

ఎన్నికల విధులు.. చెరువులు నింపే పనులతో సతమతం

ముదినేపల్లి, ఏప్రిల్ 13 : వివిధ రకాల విధులు ఒకేసారి నిర్వర్తించాల్సి రావటం అధికార యంత్రాంగానికి ఊపిరి సలపని విధంగా మారింది. ఒక పక్క ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు, మరో పక్క జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల అమలు చేయటం కష్టతరంగా మారింది. మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మండుటెండలో సైతం కొన్ని సమస్యలపై ఉరుకులు, పరుగులు తీస్తూ ఆందోళనకు గురౌవుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పంచాయతీరాజ్, డ్రైనేజీ, వ్యవసాయ శాఖ అధికారులు, క్లస్టర్ టీంలు, ఫ్లయింగ్ స్క్వాడ్, చెక్ పోస్ట్ టీముల పేరుతో వాహనాల తనిఖీలు, కోడ్ అమలు తదితర విధుల్లో తలమునకలై ఉండగా, మంచినీటి చెరువులను నింపే పనుల పర్యవేక్షణ బాధ్యతలు వచ్చి పడ్డాయి. కాల్వలకు విడుదలైన నీటి చౌర్యం జరుగకుండా పర్యవేక్షించటం, చెరువులకు నీరు నింపే పనుల ఏర్పాట్లు చూడటం అధికారులకు భారంగా పరిణమించింది. అదే సమయంలో జిల్లా కేంద్రం నుంచి కాల్వల పరిశీలన, పోలింగ్ బూత్‌ల పరిశీలన లాంటి కార్యక్రమాలకు అధికారులు వస్తే హడావిడిగా మండుటెండలో ఆయా ప్రదేశాలకు చేరుకోవటంలో మండల స్థాయి అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక గ్రామ సచివాలయాల సిబ్బంది కూడా అదనపు విధులను నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

టీచర్ల డిప్యుటేషన్లు రద్దు

23న పాతస్థానాల్లో రిపోర్టు చేయాలని ఆదేశాలు

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13 : ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో పని సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్‌మెంట్)కింద డిప్యుటేషన్లపై ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ఈ నెల 23న పాతస్థానాల్లో విధుల్లో చేరాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. రేషనలైజేషన్ నిబంధనల మేరకు ఉమ్మడి జిల్లాలో మిగులు (సర్‌ప్లస్)గా గుర్తించిన టీచర్లను కొరతవున్న పాఠశాలలకు గతేడాది అక్టోబర్‌లో వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద తాత్కాలికంగా డిప్యుటేషన్లపై నియమించిన విషయం తెలిసిందే. ఆ ప్రకారం ఉమ్మడి జిల్లాలో సుమారు 200 మందికిపైగా ఉపాధ్యాయులను తాత్కాలిక ప్రాతిపదికన నియమించారు. ప్రస్తుత విద్యాసంవత్సరం చివరి పని దినం ఈ నెల 23న వర్క్ అడ్జస్ట్‌మెంట్/డిప్యుటేషన్ టీచర్లందరినీ రిలీవ్ చేసి వారు జీతం డ్రా చేసే పాఠశాలల్లో రిపోర్టు చేయాలని ఆదేశించడంతో ఆ మేరకు చర్యలు తీసుకోనున్నారు. డైట్ కేంద్రాలు, సమగ్ర శిక్షలో డిప్యుటేషన్లపై పనిచేస్తున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్ టీచర్లకు, హెచ్ఎంలకు మాత్రం మినహాయింపు ఇచ్చినందున తదుపరి ఆదేశాలు వచ్చేవరకు కొనసాగుతారు. ఈ ఉత్తర్వులకు అనుబంధంగా విద్యాశాఖ ఆదేశాలు జారీచేయాల్సి ఉంది.

టీడీపీలో పలువురి చేరిక



టీడీపీలో చేరుతున్న నాగేంద్రప్రసాద్

నూజివీడు టౌన్, ఏప్రిల్ 13: నూజివీడు మండలం దిగవల్లి మాజీ ఎంపీటీసీ యల మంచిలి నాగేంద్రప్రసాద్ శనివారం నూజివీడు నియోజక వర్గ కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరా రు. ఆయనతో పాటు దిగ వల్లి మాజీ సర్పంచ్ ముప్వా రమణి, గ్రామ రజక సంఘం నాయకులు పోలూరి తిరుపతిరావు, తుమ్మలపల్లి శ్రీనివాసరావుతో పాటు గ్రామానికి చెందిన కొనకళ్ల అప్పారావు తదితరులు టీడీపీలో చేరారు. నూజివీడు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు నూతక్కి వేణుగోపాలరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ముసు నూరి రాజా, ముదగన గిరిబాబు, మిట్టగూడెం సర్పంచ్ కొనకళ్ల నరసింహారావు, గ్రామ నాయకుడు ముదగన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయేలో చేరిన అప్పాపురం నేతలు..

మండవల్లి, ఏప్రిల్ 13: మండవల్లి మండలం అప్పాపురం గ్రామంలో పలువురు వైసీపీ నాయకుల ఎన్డీయే కూటమిలో శనివారం చేరారు. అప్పాపురం మాజీ సర్పంచ్ చావల పుల్లయ్య ఆధ్వర్యంలో కూటమి తీర్థం పుచ్చుకున్నారు. కైకలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీరు ఎన్డీయే కూటమిలో చేరారు.

బంగారు నాణెం అందజేత

చాట్రాయి, ఏప్రిల్ 13: కమ్మటూరు పాల సహకార సంఘానికి పాలు పోస్తున్న పొన్నగంటి శ్రీనివాసరావు కుమారుడు కేశవరావు వివాహం సందర్భంగా అతనికి కృష్ణా మిల్క్ యూనియన్ కల్యాణమస్తు పథకం కింద రూ. 20 వేలు విలువైన బంగారు నాణేన్ని శనివారం సంస్థ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు, క్లస్టర్ మేనేజర్ సాంబశివమూర్తి అందజేశారు. సూపర్‌వైజర్ శివ నాగేశ్వరరావు, వేతన కార్యదర్శి నరేంద్రకుమార్, పాడి రైతులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చెట్టుపై నుంచి పడి కూలీకి గాయాలు

చాట్రాయి, ఏప్రిల్ 13: చాట్రాయిలో శనివారం ఓ రైతు తోటలో కొబ్బరిచెట్టు ఎక్కి కాయలు కోస్తున్న బూరుగ్గూడెం గ్రామానికి చెందిన తేళ్ళూరి రమేశ్ అనే కూలీ ప్రమాదవశాత్తు జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని 108లో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ పంపారు.

అనధికార మద్యం స్వాధీనం

నూజివీడు టౌన్, ఏప్రిల్ 13: నూజివీడు సెబ్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 39 అనధికార మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నట్టు నూజివీడు సెబ్ సీఐ వెంకటరమణ తెలిపారు. చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం చెక్ పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీల్లో ముసునూరు మండలం చిన్నబోయిన పల్లికి చెందిన మరీదు రవి అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

శివారు గ్రామాలకు ప్రాధాన్యం

నీటి విడుదలపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ

కైకలూరు మండలంలో కాల్వలు , చెరువుల పరిశీలన



వదర్లపాడు బ్రాంచ్ వద్ద పంట కాలువను పరిశీలిస్తున్న ఎస్ఈ

కైకలూరు, ఏప్రిల్ 13: శివారు గ్రామాల్లో మంచినీటి చెరువులు నింపేందుకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్‌వీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం కైకలూరు మండలం ఆటపాక, భుజబలపట్నం, వదర్లపాడు బ్రాంచ్ వద్ద పంట కాలువలను, మంచినీటి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ పంట కాలువలో నీటి చౌర్యానికి పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకునే భాగంలో నీరు అక్రమంగా తరలిపోయేందుకు ఎలాంటి ఆస్కారం లేకుండా గ్రామాగ్రామాన ప్రత్యేక టీంలు పర్యవేక్షిస్తున్నాయన్నారు. శివారు గ్రామాల మంచినీటి చెరువులు నిండిన తరువాతే ఎగువన ఉన్న గ్రామాలకు నీటిని అందిస్తామని, సర్పంచ్‌లు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. కాలువల్లో నీటి సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారన్నారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగబాబు, ఇరిగేషన్ ఏఈ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చలసాని రాఘవేంద్రరావు

సహకార సంస్థలు స్వతంత్రంగా మనుగడ సాగించాలి

నాప్కాబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు

నూజివీడు టౌన్, ఏప్రిల్ 13: సామాన్య ప్రజలే లక్ష్యంగా సహకార సంస్థలు పని చేయాలని విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్, నాప్కాబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. శనివారం నూజివీడులో కృష్ణాజిల్లా సహకార బ్యాంక్, ప్యాక్స్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నాప్కాబ్ డైరెక్టర్‌గా ఎన్నికైన రాఘవేంద్రరావును సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ సహకార సంస్థలు మనుగడ సాగించాలంటే అవి స్వతంత్రమైనవిగా ఉండాలని ప్రభుత్వాల సహకారం కోసం చూడకూడదని, భారత ప్రథమప్రధాని నెహ్రూ పేర్కొన్న అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశంలో 1502 అర్బన్ బ్యాంకులు, ఒక్కరూపాయి కూడా ప్రభుత్వం నుంచి సహకారం తీసుకోలేదని, సభ్యుల నమ్మకం పై సహకార బ్యాంకులు నడుస్తున్నాయన్నారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు 109వ సంవత్సరంలో ఉందని, రాష్ట్రంలోని 46 అర్బన్ బ్యాంకుల్లో 21 వందసంవత్సరాలకు పైగా కార్యకలాపాలు సాగిస్తున్నాయన్నారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంకులో సభ్యుల సంఖ్య లక్ష దాటి, దక్షిణభారతదేశంలో ప్రథమ స్థానంలో నిలువగా, దేశంలోని 27 రాష్ట్రాల్లో అతిపెద్ద అర్బన్‌బ్యాంకుగా ఉందన్నారు. కేడీసీసీ మాజీ డైరెక్టర్ కొమ్మన నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు చలసాని వెంకట రామారావు, కో-ఆపరేటివ్ ఉద్యోగుల సంఘం నాయకులు అక్కినేని ఆంజనేయ ప్రసాద్, ఏలూరు జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర్, రాయంకుల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఆర్వో



మాట్లాడుతున్న ఆర్డీవో భవానీ శంకరి

నూజివీడు, ఏప్రిల్ 13: ఎన్నికల విధుల్లో ఏ మాత్రం అలక్ష్యంగా వ్యవహరించినా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని నూజివీడు ఆర్వో, ఆర్డీవో వై.భవానీ శంకరి అన్నారు. నూజివీడు సారథి ఇంజనీరింగ్ కళాశాలలో పీవోలు, ఇతర ఎన్నికల సిబ్బంది దాదాపు 600 మందికి శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధులను పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. మాస్టర్ ట్రైనీలు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

ఏడుగురు వలంటీర్ల రాజీనామా

ముసునూరు, ఏప్రిల్ 13: మండలంలోని 3 గ్రామాలకు చెందిన ఏడుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. వలసపల్లికి చెందిన ఐదుగురు వలంటీర్లు, చెక్కపల్లికి చెందిన ఒకరు, బలివేకు చెందిన మరొకరు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో సీఈహెచ్ పద్మావతి దేవికి అందజేశారు.

ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ



మండవల్లి, ఏప్రిల్ 13: పెరికేగూడెం లో మహా గణపతి ఆలయ పునః నిర్మాణానికి కైకలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ గ్రామస్థులతో కలిసి శంకు స్థాపన చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కూటమి నాయకులు కమ్మిలి విఠలరావు, పరసా సర్వేశ్వరరెడ్డి, గుంటూరు సత్య నారాయణ, బుద్దుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రాములోరి పెళ్లికి అపర భద్రాద్రి ముస్తాబు

రేపటి నుంచి చనుబండ కోదండ రామస్వామి ఆలయంలో కల్యాణోత్సవాలు



సీతారాముల ఉత్సవ మూర్తులు



కల్యాణోత్సవాలకు ముస్తాబైన చనుబండ కోదండ రామాలయం

చాట్రాయి, ఏప్రిల్ 13: అపర భద్రాద్రిగా పేరుగాంచిన చనుబండ కోదండ రామస్వామి ఆలయంలో 15వ తేదీ సోమవారం నుంచి కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్నాయి. చుట్టుపక్కల గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 15న రాత్రి విష్వక్సేన పూజ, దీక్షా స్వీకరణ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజపట ప్రతిష్ఠ, 16న ఎదురుకోలు ఉత్సవం(వధూవర అన్వేషణ) 17న స్వామివారి కల్యాణం అనంతరం గరుడోత్సవం, 18న మహా పట్టాభిషేకం, మరియు అన్న సమారాధన, ఇదేరోజు రాత్రి 11.35 గంటలకు రథోత్సవం, 19న వసంతోత్సవం, పూర్ణాహుతి, గజ అవరోహణ, దోపోత్సవం, 20న ద్వాదశ ప్రదక్షిణలు, రాత్రి 9.45 గంటలకు స్వామివారి పవళింపు సేవ జరుగుతుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి వివరించారు.

310 ఏళ్ల క్రితం నిర్మితమైన ఆలయం

ప్రస్తుతం ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చనుబండలోని కోదండ రామస్వామి ఆలయం ఉమ్మడి కృష్ణా జిల్లాలో పురాతనమైనది. 310 ఏళ్ళుగా భక్తుల ఆరాధ్య దైవంగా విలసిల్లుతూ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరాముడి దర్శనం గొప్ప భాగ్యంగా ప్రజలు భావిస్తుంటారు. చారిత్రక ఆధారాలను బట్టి ఈ ఆలయాన్ని నరశింహారావుపాలెం గ్రామానికి చెందిన పుచ్చకాయల రామిరెడ్డి అనే రామభక్తుడు 1713లో నిర్మించారు. పత్తి వ్యాపారం చేసే రామిరెడ్డి ఏడాడి పొడవునా నియమనిష్ఠలతో గోటితో ధాన్యం వలిచి తలంబ్రాలు తయారు చేసుకొని శ్రీరామనవమికి భద్రాచలం కాలినడకన వెళ్లి రాములోరి కల్యాణంలో వినియోగించి వచ్చేవారు. వృద్ధాప్యం పైన పడటంతో ఇక నుంచి ఎలా భద్రాచలం రాగలను అని స్వామీ ధ్యానిస్తూ ఉండేవాడు. ఒక రోజు రామిరెడ్డి వ్యాపార నిమిత్తం తెలంగాణ ప్రాంతం మధిరకు వెళుతుండగా కనుమూరు గ్రామం దగ్గర పర్వతం వద్దకు వెళ్లేసరికి పొద్దుపోయింది. గాలివాన ప్రారంభమైంది. దారి కనిపించ కపోవడంతో తన సహచరులతో రామిరెడ్డి అక్కడే మకాం చేశారు. శ్రీరాముని ధ్యానించుచూ రామిరెడ్డి నిద్రించగా స్వామి స్వప్నంలో ప్రత్యక్షమై నీవు ఇక నుంచి భద్రాచలం రానవసరం లేదని,ఈ పర్వత ప్రాంతంలో పూజా విధానాలు లేకుండా ఉన్నానని తనను తీసుకువెళ్లి ప్రతిష్ఠించి కల్యాణం జరిపించమని ఆజ్ఞాపించెను. రామిరెడ్డి ఉదయాన్నే పరిజనులతో దక్షణాభిముఖుడై పరిసరాలను పరిశీలించగా ఒక రాతిపైనా తీగలచే చుట్టుకొనబడి ఉన్న బలుసు పొదలో శ్రీసీతారామలక్ష్మణుల విగ్రహాలు కన్పించాయి. రామిరెడ్డి వాటిని ఎద్దుల బండి పై తీసుకుని తన స్వగ్రామం నరశింహారావుపాలెం వస్తుండగా చనుబండ గ్రామం వచ్చాక ఎద్దులు కదల కుండా పడుకున్నాయి. ఎంత ప్రయత్నించినా ఎద్దులు లేవకపోవడంతో రామిరెడ్డి బృందం అక్కడే విశ్రమించారు. రామిరెడ్డి స్వామిని ప్రార్థిస్తూ నిద్రించగా స్వప్నంలో శ్రీరాముడు ప్రత్యక్షమై అక్కడే ఆలయం నిర్మించాలని ఆదేశించెను. అంతట రామిరెడ్డి తన శక్తినంతయు దార పోసినా ఆలయం పూర్తికాకపోవటంతో గ్రామాలకు వెళ్లి భక్తుల నుంచి విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణం పూర్తిచేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఇది అపరభద్రాద్రిగా పేరుగాంచి పుణ్యక్షేత్రం అయ్యింది. ఆలయ నిర్మాణ సమయంలో ఇక్కడ గ్రామం లేదు. తరువాత చనుబండ గ్రామం ఏర్పడింది. ఇక్కడ జరిగే శ్రీసీతారామ కల్యాణానికి చుట్టుపక్కల మండలాలు, జిల్లాల నుంచే కాకుండా సరిహద్దున తెలంగాణ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. భద్రాచలం వెళ్లి సీతారాముల కల్యాణం తిలకిస్తే ఎంత ముక్తి లభిస్తుందో ఇక్కడ కల్యాణం చూసినా అంత ఫలం దక్కుతుందని భక్తుల విశ్వాసం.

ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి

ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13 : ఎన్నికల విధుల నుంచి రోగులు, గర్భిణులు, బాలింతలు, దివ్యాంగులు, 58 ఏళ్లు పైబడిన ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని డెమొక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు ప్రకటనలో డిమాండ్ చేశారు.



ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న దృశ్యం

కొనసాగిన టెక్‌జెట్ - 24

నూజివీడు టౌన్, ఏప్రిల్ 13: ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న టెక్‌జెట్-24 జాతీయ స్థాయి టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్ తొలిరోజు విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పోటీపడ్డారు. మొత్తం 15 ప్రొటోటైప్ ఎగ్జిబిట్‌లను విద్యార్థులు ప్రదర్శించారు. వీటితో పాటు ఇతర కళాశాలల నుంచి 200 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనగా, రాడార సిస్టమ్, వాయిస్ కంట్రోల్ బాట్, స్మార్ట్ హెల్మెట్ వంటి ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గోపాలరాజు, సెంట్రల్ డీన్ డి.శ్రావణి, ఫైనాన్స్ ఆఫీసర్ బి.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐలో వర్క్‌షాపు

ఆగిరిపల్లి, ఏప్రిల్ 13: ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు నూతన అన్వేషణలపై దృష్టి సారించాలని వక్తలు సూచించారు. విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆగిరిపల్లి సమీపాన గల ఎన్ఆర్ఐ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జనరేటింగ్ ఏఐ అండ్ ఎల్ఎల్ఎంఎస్ అనే అంశంపై రెండు రోజులుగా జరుగుతున్న అవగాహన సదస్సు శనివారంతో ముగిసింది. ఐటీ విభాగాధిపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించిన ఈ సదస్సులో కళాశాల చైర్మన్ డాక్టర్ రావి వెంకట్రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎకోర్పీ టెక్నాలజీ సీఈవో ఉప్పలపాటి శ్రీనివాసరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రఘునాథస్వామి కల్యాణోత్సవానికి అంకురార్పణ



నూజివీడు టౌన్, ఏప్రిల్ 13: గొల్లపల్లి రఘునాథస్వామి తిరుకల్యాణ మహోత్సవాలకు శనివారం అంకురార్పణ జరిగింది. కల్యాణ పనుల్లో భాగంగా ఆలయంలో పందిరాట, పసుపు కొట్టుట, తలంబ్రాల బియ్యం సమర్పణ వంటి కార్యక్రమాలను నిర్వహించినట్లు ఈవో ఎన్.సతీష్‌కుమార్ తెలిపారు.

వేల్పుచర్లలో ఉచిత వైద్య శిబిరం



ముసునూరు, ఏప్రిల్ 13: వేల్పుచర్లలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో మానం జగన్నాయకులు, లీలా కుమారి స్మృత్యర్థం వారి కుమారులు, టీడీపీ నాయకులు మానం గంటేశ్వరరావు, వంశీల ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు కొడాలి రామ్‌ప్రసిన్, బూక్యా కృష్ణ, తవ్వా సంతోష్ రాహుల్, ప్రసాద్ సుమారు 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. అత్యవసర వైద్యసేవలు అవసరమైన రోగులకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందిస్తామని మెడికల్ క్యాంపు నిర్వాహకులు తెలిపారు. టీడీపీ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, మానం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో కలిదిండి విద్యార్థి విష్ణువర్ధన్ ప్రతిభ



కలిదిండి, ఏప్రిల్ 13 : కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వలవల కళ్యాణ్ విష్ణువర్ధన్ ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో 1000కి 957 మార్కులు సాధించి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫలితాల్లో ఐదో స్థానం నిలిచినట్టు ప్రిన్సిపాల్ రావు తెలిపారు. విద్యార్థిని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎంపీపీ చందన ఉమా మహేశ్వరరావు, జడ్పీటీసీ సత్యవతి, కలిదిండి సర్పంచ్ మారుతీ ప్రసన్న, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

16న కళాకారుల సాంస్కృతిక కళా సమ్మేళనం

ఏలూరు కల్చరల్, ఏప్రిల్ 13:తెలుగునాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న ఏలూరు వై.ఎమ్.హెచ్.ఏ ప్రాంగణంలో కళాకారుల సాంస్కృతిక కళాసమ్మేళనం నిర్వహిస్తు న్నట్లు ఆ సంస్థ అధ్యక్షప్రధాన కార్యదర్శులు పెదపాటి రామకృష్ణ, గండికోట రాజేష్ ఓ ప్రకటనలో తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్యం, సత్యహరిశ్చంద్రనాటకం ఏర్పాటు చేశామన్నారు. రంగస్థల పౌరాణిక నటులు కడి యాల విజయ్‌భాస్కర్, జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు అప్పారావు, గుప్తా ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో కళారంగానికి సేవలు అందించిన కళాకారులకు ఆర్థిక సత్కారం జరుగుతుందన్నారు.